Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 90 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 03-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...
## రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ

- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

2



## చెట్లు నరకడం ఆపండి-హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల్లో రేపటి వరకు పనులు ఆపాలని ఆదేశించింది హైకోర్టు. నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 3వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూములలో చెట్లు నరకడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరింది.. కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్

మిగతా 2లో



## భక్తులకు మెరుగైన సేవలందించండి

- టీటీడీ పాలకమండలికి చంద్రబాబు ఆదేశం
- అవసరమైన పనులే చేయండి
- అలిపిరిలో బేస్ క్యాంప్
- టీటీడీ సేవలపై సంతృప్తి
- టీటీడీ అనుబంధ ఆలయాల అభివృద్ధి

**అమరావతి:-** తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు.

బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు%ౌ%మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు%ౌ%.కాగ్ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే వితరణ, విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సిఎం స్పష్టం చేశారు. "టీటీడీలో సమూల ప్రక్షాళన జరపుతాను అని నేను ఎన్నికల ముందు చెప్పాను. చెప్పిన విధంగానే

మిగతా 2లో



## కేంద్ర మంత్రులతో మంత్రి టీజీ.భరత్ భేటీ !

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో

మిగతా 2లో



## వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్థిక వ్యవస్థ నాశనం..

- మంత్రి నారాయణ

- పన్నుల ద్వారా కట్టిన వేలకోట్లు దారి మళ్లింపు
- కనీసం మ్యాచింగ్ ఫండ్ కూడా ఇవ్వని జగన్
- అప్పులు తీర్చడానికే కష్టంగా మారిన బడ్జెట్
- ఇక నుండి స్థానిక సంస్థల నిధులు వారికే విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మెరుగు పరుస్తాం
- పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే సుజనతో కలిసి సుజనా మిత్ర కార్యక్రమం ప్రారంభం

2లో

## రెచ్చిపోయిన ఖాకీలు.. విద్యార్థులపై లాఠీఛార్జి



**హైదరాబాద్ :** 400 ఎకరాల యూనివర్సిటీ భూములను కాపాడుకోవడానికి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రతాపం చూపించారు. ప్రొఫెసర్లతో కలిసి ధర్నా చేస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఈస్ట్ క్యాంపస్ వైపు వెళ్లే విద్యార్థులపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. అంబేద్కర్ ఆడిటోరియం నుండి ఈస్ట్ క్యాంపస్ మీదుగా ర్యాలీగా వెలుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీలతో విచక్షణాం హితంగా దాడి చేశారు. భారీ బందోబస్తుతో యూనివర్సిటీ ప్రధాన గేట్ ముందు వందల సంఖ్యలో పోలీసు బలగాలు మోహరించగా, యూనివర్సిటీ లోపాల కూడా అదే తరహాలో పోలీసు బలగాలను మోహరించి విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు దిగారు. విద్యార్థులు బయటకు వెళ్లకు ండా, బయట నుండి వచ్చే విద్యార్థులను సైతం లోపాలకి రానివ్వకుండా కఠినంగా వ్యవహరిస్తు న్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులుగా మమ్మల్ని గుర్తించకుండా నేరస్థులుగా, టెర్రరిస్టులు గా పోలీసులు భావిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పోలీసులను, బుల్డోజర్లను వెనక్కి తీసుకోవాలని, క్యాంపస్ భూములను యూనివర్సిటీ పేరిపై రిజిస్ట్రేషన్ చేయించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదం ముదిరిన నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు ఉద్యమబాట పట్టారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, యూనివర్సిటీ పరిసర భూములను ప్రైవేటీకరిం చకుండా సంరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తితో విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. బుధవారం ఉదయం పోలీసు

మిగతా 2లో



## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ... విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా

- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం
- చర్చకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా
- విపక్షాల అభ్యంతరాలు

**హైదరాబాద్ :** నేడు వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా?అని ప్రశ్నించారు. రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు. దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్

మిగతా 2లో

## రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి



2

## కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ :** కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి తర్వాత మరచిపోయారని అన్నారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసన సభలో ఆమోదించారు తప్పితే, బీసీల బాగు కోరి కాదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో

మిగతా 2లో

## కేంద్ర మంత్రులతో మంత్రి టీజీ.భరత్ భేటీ !

పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

**కర్నూలు – విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి**

కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు %-% విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు.
ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు.
కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

## రెచ్చిపోయిన ఖాకీలు.. విద్యార్థులపై లాఠీఛార్జి

బలగాలు హెచ్‌సీయూ క్యాంపస్‌ను చుట్టుముట్టి, బారికేడ్లు ఏర్పాటు చేసి లోపల విద్యార్థులను నిర్బంధించారు. శాంతియుత నిరసనకు భంగం కలిగిస్తూ, లాఠీఛార్జీకి పాల్పడటంతో విద్యార్థులు, ప్రొఫెసర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "జీవ వైవిధ్యం కాపాడాలి", "పోలీసుల దౌర్జన్యం ఆపాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ నిరసనలు ఉధృతం చేయనున్నట్లు విద్యార్థులు హెచ్చరించారు.

**క్యాంపస్ చుట్టూ పోలీసుల మోహరింపు**

ఈ ఆందోళన నేపథ్యంలో బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌ను పోలీసులు చుట్టుముట్టారు. వేలాది మంది పోలీసు బలగాలు యూనివర్సిటీ గేట్ల వద్ద మోహరించాయి. బారికేడ్లు ఏర్పాటు చేసి, క్యాంపస్‌లోకి బయటి వ్యక్తులు రాకుండా, లోపల ఉన్న విద్యార్థులు బయటకు వెళ్ల కుండా అడ్డుకున్నారు. ఈ చర్యలతో విద్యార్థుల్లో ఆగ్రహం చెలరేగింది. పోలీసులు నిరసనను అణిచివేయడానికి ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు. లాఠీఛార్జ్‌తో కొందరు విద్యార్థులు గాయపడ్డారు. పోలీసు దౌర్జన్యంపై విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రొఫెసర్లు, విద్యార్థులకు లాఠీఛార్జ్**

ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హెచ్‌సీయూ విద్యార్థులు, ప్రొఫెసర్లు నిరసనకు దిగారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థులను బలప్రయోగం చేయడాన్ని పలువురు తీవ్రంగా ఖండించారు. పోలీసులు క్యాంపస్‌ను చుట్టుముట్టి, విద్యార్థులను నిర్బంధించాలని ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. విద్యార్థులు "పోలీసు అణచివేతను అంగీకరించము" అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పరిణామాలపై విద్యార్థి సంఘాలు, రాజకీయ నేతలు స్పందిస్తూ పోలీసుల దౌర్జన్యాన్ని నిలదీయాలని డిమాండ్ చేస్తున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థుల నినాదాలు**

ఈ ఘటనతో విద్యార్థులు తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. "పోలీస్ దౌర్జన్యం నశించాలి", "విద్యార్థుల గొంతు నొక్కలేరు", "జీవ వైవిధ్య రక్షణ మా హక్కు" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**క్యాంపస్‌లో ఉద్రిక్తత – విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా నేతలు**

ఈ ఘటనపై పలువురు విద్యార్థి సంఘాలు, రాజకీయ నేతలు స్పందిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా పలువురు నేతలు ముందుకు రాగా, మరికొంత మంది పోలీసులు చేసిన లాఠీఛార్జ్‌ను సమర్థించారు.

## వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్థిక వ్యవస్థ నాశనం.. మంత్రి నారాయణ

**అమరావతి:–** అస్తవ్యస్తవ్య విధానాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ విమర్శించారు. స్థానిక సంస్థల ద్వారా పన్నుల రూపంలో వచ్చిన వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులకు కనీసం మ్యాచింగ్ పండు కూడా జగన్ ఇవ్వలేదన్న ఆయన, ప్రస్తుత బడ్జెట్ అప్పులు తీర్చడానికే సరిపోతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు వారికే అందజేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.
విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ కేంద్రమంత్రి సుజనా చౌదరితో కలిసి ఆయన భవానిపురంలో సుజన మిత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ కోఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు డివిజన్ కోఆర్డినేటర్లకు ఎలక్ట్రిక్ బైకులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ%'% సుజన చౌదరితో మంచి స్నేహం ఉంది, ఇద్దరం కలిసి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనాకి అపారమైన అనుభవం ఉందని, ప్రజాసేవకే ఆయన నిత్యం తపిస్తారని చెప్పారు. 2014–19 మధ్య పురపాలక శాఖకు బడ్జెట్ ఉండేదన్న మంత్రి నారాయణ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం తీసుకున్న లోన్లు అప్పులు కట్టడానికి బడ్జెట్ సరిపోతుందన్నారు. 2019 లో ఏఐఐబి నుంచి 5380 కోట్ల నిధులు తీసుకొచ్చామని, కానీ గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ నిధుల విడుదల నిలిచిపోయిందనీ గుర్తుచేశారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135లీటర్ల నీరందించే అవకాశం కలిగి ఉండేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 8500 అమృత్ పథకానికి నిధులిస్తే గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, చంద్రబాబు అపార అనుభవంతో చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.
ప్రజలు వివిధ పన్నుల ద్వారా కట్టిన 3వేల కోట్ల నిధులు సీఎం ఎఫ్ఎస్ నుంచి ఇతర అవసరాలకు వాడేశారనీ, ఆ నిధులు ఉంచితే మున్సిపాలిటీలు తీవ్రంగా నష్టపోతాయనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పిన ఆయన ఇకపై మున్సిపాలిటీల నిధులు ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో విజయవాడ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు తిరిగి ప్రారంభిస్తామని ప్రకటించారు. సుజన మిత్ర కార్యక్రమానికి తమ తరపున అధికారుల సహకారం ఖచ్చితంగా అందిస్తామని, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానన్నారు. ఎమ్మెల్యే సుజన చౌదరి మాట్లాడుతూ%'% ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, 9నెలలుగా చూసినా ఎవరూ ముందుకు రాలేదనీ, ప్రభుత్వం చేసే వరకు ఎదురు చూడకుండా మనమే పూనుకోవాలని పనులు ప్రారంభించినట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఖజానా దివాళా తీయించారని ఆరోపించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో కలసి పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తాన్నారు. భవిష్యత్ లో సమస్యలు తలెత్తుకుండా అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయం చేయాలన్న ఆయన తర్వాత సేవకులుగా ఉండాలని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా చేయడం తన ఉద్దేశమని చెప్పారు. అసాంఘీక వ్యక్తులను అరికట్టాలన్నారు.

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ... విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా

పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు. ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు.
అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్దర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష

# భక్తులకు మెరుగైన సేవలందించండి

అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ మార్పులు 100 శాతం ఉండాలి. ఎక్కడా పాతవాసనలు, పాత వ్యక్తులు కొనసాగకూడదు. అనుభవజ్ఞుల పేరుతో పాతవారిని ఇంకా కొనసాగించ వద్దు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగాల్సిందే%'%దీనిలో మినహాయింపులు లేవు" అని సిఎం అధికారులకు సూచించారు.సమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25 వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని, రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా..సగం మంది పాతవారిని నియమించుకోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులు వస్తారని అధికారులు తెలపగా..దీనికి మరింత అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్వో, ఎస్వీబీసీ చైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా%'%వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సిఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండగా%'%.ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు.మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధానం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పారు. లడ్డు రుచి–నాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కల్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్–డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు. మొత్తంగా ఐవీఆర్ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు.అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు. చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించనున్నారు.
దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట, కోయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణం–అభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, జే ఈ వో వీరబ్రహ్మం ,చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను... రెడ్ బుక్‌లోకి ఎక్కిస్తా: మంత్రి లోకేశ్

**అమరావతి :** సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్–1గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు.
నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

**సీబీఎన్ బ్రాండే మా ధైర్యం!**

మొన్నే ఢిల్లీలో ఒక ఇంటర్వ్యూ కి వెళ్ళా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడుకి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్‌టీపీసీ, ఆర్సెలార్ మిట్టల్, బీపీసీఎల్, టాటా పవర్, టీసీఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చేయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

**రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం**

రిలయన్స్ ఫౌండర్ చైర్మన్ ధీరూభాయ్ అంబానీతో చంద్రబాబుకు మంచి అనుబంధం ఉంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీతో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ చైర్మన్ ముకేశ్ అంబానీతో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేశ్ అంబానీని, అనంత్ అంబానీని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను. కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేశ్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**కనిగిరి ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటీకి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం. ఆగస్టులో సీఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం. తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైసీపీ నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది. వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికే వచ్చా.
అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బీసీ గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బీసీ సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బీసీ నేతలపై దొంగ కేసులు పెట్టారు. నాపై కూడా 23 కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94 శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు. మీకు అండగా నిలుస్తాం.

# కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది..?:కిషన్‌రెడ్డి

లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బడ్జెట్‌లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46 శాతం అని చెబుతున్నప్పుడు మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు.సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండేనని,
దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందోనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. బీసీ జాతీయ కమిషన్‌కు రాజ్యాంగబద్ధతను కల్పించింది మోదీ ప్రభుత్వమేనని తెలిపారు. మోదీ విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లించే రాజకీయ కుట్రలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు.

# చెట్లు నరకడం ఆపండి– హైకోర్టు ఆదేశం

యూనివర్సిటీ (హెచ్సీయూ) తరఫున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు. "గత ఏడాది జూన్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీ కి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీని వేయాలి. వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేక్లు ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి" అని కోర్టుకు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపిస్తూ, 2004లో ఈ భూమిని ఐఎంజీ ఆకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న హెచ్సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్లున్నాయి. హైదరాబాద్లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు" అని ఏజీ వాదనలు వినిపించారు.ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంత గచ్చిబౌలి భూములు.. ఆటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి ఇది బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25 లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రేపటి వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ.. పిటిషన్పై విచారణను రేపటికి వాయిదా వేసింది.

# రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి

- జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా
- బీసీల గొంతును వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది కాంగ్రెస్ నిర్ణయమన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ :** స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలులేదని కోర్టులు స్పష్టం చేశాయని ఆయన గుర్తు చేశారు. జనగణనతో పాటు కులగణనను కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయిం చిందని ఆయన పేర్కొన్నారు.
దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు. బీసీలను బలపర్చాలనే ఆలోచన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి లేదని ఆయన విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

సత్యమేవ జయతే


# నూతన వస్త్రధారణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబిమనూర్‌మనూర్ మండల పరిధిలోని రాణపూర్ గ్రామ ఆప్తులు విఠల్ రెడ్డి కుమారుడు మరియు కుమార్తె యొక్క నూతన వస్త్రధారణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్,పట్లోళ్ల.అశోక్ రావు, జానీ పాటిల్,గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, దత్తు రెడ్డి,అశోక్ రావు,ప్రతాప్ రెడ్డి,రాజు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి



సత్యమేవజయతేబితెలంగాణనిరంకుశ రాచరికాలకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ యోధుడి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వానికి, సబ్బండ వర్గాలను ఏకం చేసి పోరాటాలను నడిపిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్ గారు అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. బహుజన యోధుడికి నివాళులు అర్పించినవారిలో శాసనసభ్యులు పట్లోల సంజీవ రెడ్డి,తోట లక్ష్మికాంత రావు తదితరులు నేతలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజ్ పటేల్.






సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వికారాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బసవరాజ్ పటేల్ తెలిపారు. బుధవారం వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బసవరాజు పటేల్ జనరల్ సెక్రెటరీ పోలీస్ వెంకట్ రెడ్డి కార్యవర్గ సభ్యులు వికారాబాద్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. వికారాబాద్ కోర్టు కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. జూనియర్ న్యాయవాదులకు విజ్ఞానం పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి కమల్ రెడ్డి , అశోక్ , లవకుమార్ మాధవ్ రెడ్డి నాగేందర్ గౌడ్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షుడు ఏ.శంకరయ్య, సంయుక్త కార్యదర్శి పి.ఆనంద్, మహిళా ప్రతినిధి ఎం.వసుంధర, కోశాధికారి మోహన్ రాథోడ్, గ్రంథాలయ కార్యదర్శి సాయిరాం, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి పరమేష్, కార్యవర్గ సభ్యులు పరశురామ్ , అయూబ్ , యాసిన్ ఖురేషి అనంతయ్య సీనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గుండ్ల మాచనూర్ గేటు వద్ద బస్టాండ్ ప్రారంభించిన ఆనర్ లాబ్ హెచ్ఆర్ సుభాష్ రెడ్డి,









సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచనూర్ గేటు వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం హానర్ ల్యాబ్ పరిశ్రమ సహకారంతో10 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన నూతన బస్ స్టేజిని బుధవారం పరిశ్రమ సీనియర్ మేనేజర్ సుభాష్ రెడ్డి మరియు సి ఎస్ ఆర్ కార్పొరేట్ టీం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనర్ ల్యాబ్ పరిశ్రమ గుండ్ల మాచునూర్ గ్రామంలో వాటర్ ట్యాంకులు సిసి రోడ్లు మురికి కాలువలు బోర్లు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్టాండ్ ను నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. అందుకు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పరిశ్రమ యజమానులను ప్రశంసించారు. పరిశ్రమ మరిన్ని సేవాదృక్పథంతో పని చేయాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సర్పంచులు యువజన సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం.. సీఎంను హెచ్చరించాలని న్యాయవాదికి సూచన..!




సత్యమేవ జయతే - సుప్రీమ్ కోర్ట్ తెలంగాణ అసెంబ్లీలో ఎవరు పార్టీ మారినా ఉప ఎన్నికలు రావు అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పార్టీ ఫిరాయింపులపై కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి మారినా ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సుందరం సీఎం ప్రకటనను బెంచ్‌కు చదివి వినిపించారు. 'గౌరవనీయులైన స్పీకర్ సర్ తమరి ద్వారా నేను ఒకటి చెప్పదలుచుకున్న. ఎవరైతే సభ్యులున్నరో వాళ్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఏ ఉపఎన్నికలూ రావు. వారు కోరుకున్నా ఉపఎన్నికలు రావు. అటోళ్లు ఇటొచ్చినా, ఇటోళ్లు అటుపోయినా ఉపఎన్నికలు రావు' అంటూ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై జస్టిస్ గవాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో ఇలా చెప్పి.. సీఎం పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. తాను సీఎం తరఫున హాజరుకాకపోవడంతో ఆ ప్రకటన గురించి వివరించలేకపోతున్నారని తెలిపారు. గతంలోనూ మరో కేసులో సీఎంని మందలించిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. 2024 ఆగస్టులో 2015 నాటికి ఓటుకు నోటు కేసు విచారణను బదిలీ చేయాలన్న పిటిషన్‌ను విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవితకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

చట్టసభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని సీఎం స్థాయి హోదాలో ఉన్న అపహాస్యం చేయడం కిందకే వస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా సీఎంను హెచ్చరించాలని న్యాయవాది ముకుల్ రోహత్గికి సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తరహా వ్యాఖ్యలు ఉపేక్షించబోమని, అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుందని హెచ్చరించింది. తాము అన్ని ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నామని, అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదని.. అసెంబ్లీలో రాజకీయ నేతలు చేసే ప్రకటనలకు పవిత్రత ఉంటుందని.. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను సైతం కోర్టులో పరిగణలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# రేవంత్ రెడ్డిని జైలుకు పంపాలి.. అప్పుడే తెలంగాణ సురక్షితం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, విద్యార్థుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే జీవ వైవిధ్యాన్ని ధ్వంసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు.

హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని ఆర్ఎస్పీ డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని



వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# రాజకీయ చైతన్యం కావాలి...






**రాజకీయ చైతన్యం కావాలి...**

**- ప్రజా సమస్యలపై కార్యచరణ చేపడతాం..**

**- ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న...**

**- ఎన్హెచ్పీఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్...**

సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : రాజకీయ చైతన్యంలో భాగస్వాములు కావాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య కార్యకర్తలకు సూచించారు.– ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...నడిగడ్డ ప్రాంతంలో రాజకీయ చైతన్యంలో భాగస్వాములు అవుతూనే ప్రజా సమస్యలపై ప్రశ్నించాలని అలాంటి సమస్యల పరిష్కారం కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.బడుగు బలహీన వర్గాల ప్రజల చైతన్యమే లక్ష్యంగా పనిచేయడానికి కృషి చేయాలని, నడిగడ్డను అభివృద్ధి చేయాల్సిన నాయకులు వర్గపోరుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని, అభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటివరకు పాలన సాగించిన నాయకులు ఆయా పార్టీలు వివిధ ప్రలోభాలకు గురి చేయడమే కాక మద్దతు కోసం వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి నాయకులు సిద్ధంగా ఉండాలని దీనిపై త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, రంగస్వామి, ధరూర్,గట్టు మల్దకల్ మండలాల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, బలరాం నాయుడు, బి. విష్ణు, మండల ఉపాధ్యక్షులు మునెప్ప ,ఆంజనేయులు, నజుముల్లా,సమితి నాయకులు విజయ్,గోపాల్, కృష్ణ, శాంతిరాజ్, వీరేష్, గజేంద్ర, శివన్న, లక్ష్మన్న, భూపతి నాయుడు, స్వామి, సామియేల్, జమ్మన్న,రాము పాల్గొన్నారు.

# సర్కారు దవఖానలో గడికో రూల్ ..









సర్కారు దవఖానలో గడికో రూల్ .. అక్కడికి వచ్చిన పేద రోగులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వ సిబ్బంది ..

%-% ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు డల్

%-% గ్రామాల్లో అందని 24 గంటల వైద్యం

సత్యమేవ జయతే %-% సంగారెడ్డి

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సక్రమంగా అందడంలేదు. ఎదో ఉందంటే ఉంది.. చూశామంటే చూశాం.. మందులు ఇచ్చామంటే ఇచ్చాం.. అన్న తీరుగా జిల్లాలోని ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుతున్నాయి.

భవనాలు చూస్తే కార్పొరేట్ ఆస్పత్రులను తలపిస్తుంటాయి.. వైద్య చికిత్సలు చూస్తే కనీసం కూడా అందవు. వైద్యులు ఉంటే.. నర్సింగ్ సిబ్బంది ఉండరు. వీరిద్దరూ ఉంటే పరికరాలు ఉండవు. ఈ మూడు ఉంటే టెక్నీషియన్లు ఉండరు. అంతా బాగుంది అనుకుంటే వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండరు. ఒకవేళ వైద్యులు ఉన్నా నాడి పట్టేందుకు ముందుకురారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ దావఖానలో అత్యవసర వైద్యం అంతంత మాత్రంగానే అందుతుంది. దీంతో రోగులు, క్షతగాత్రులకు సకాలంలో సరైన వైద్యం అందక ప్రాణాలు హరీ అంటుతున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారులకు దూరంగా ఉండే ప్రాంతాల్లో అత్యవసర వైద్యం ఇప్పటికీ అందడంలేదు. ప్రభుత్వ ఆస్పత్రులను ఆశ్రయిస్తే వైద్యులు, సిబ్బంది అత్యవసరంగా స్పందించి సేవలు అందించడంలో కాష్యం చేస్తుంటారని, సక్రమంగా చూడరని, సరైన రీతిలో సమాధానాలు ఇవ్వరని బాధితుల నుంచి వస్తున్న ప్రధాన ఆరోపణలు. ఈ కారణంగా ఎక్కువ మంది ప్రభుత్వ ఆస్పత్రులు అంటేనే ఆమడ దూరం వెళ్తున్నారు. ఈ పరిస్థితుల్లో అరకొరగా వస్తున్న వారికి అయినా సక్రమంగా సేవలు అందించాల్సిన అవసరం ఉన్నా.. నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.

%-% డిజిటల్ ఓపీ.. మాయ

రోగులకు సక్రమంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డిజిటల్ ఓపీ విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే జిల్లాలో పలు పీహెచ్‌సీల్లో ఇది అమలు కావడంలేదు. వాస్తవానికి డిజిటల్‌లోనే ఓపీ వివరాలతో పాటు రోగులకు అందిస్తున్న మందులను కూడా నమోదు చేయాలి. అయితే మొదట పెన్సిల్‌తో రోగుల వివరాలు రాసుకుని ఆ తర్వాత సిబ్బంది తమకు అనుగుణంగా డిజిటల్‌లో నమోదు చేస్తున్నారు. కొన్ని దగ్గర రోగులను పరీక్షించకుండానే ప్రతి రోజూ ఎంతో మందికి వైద్యసేవలు అందిస్తున్నట్లుగా సిబ్బంది డిజిటల్‌లో నమోదు చేస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో ఓపీకి వచ్చే వారి వివరాలు తొలిగా ఓ రిజిస్టర్‌లో పెన్సిల్‌తో ఆధార్ నంబర్‌తో కలిపి రాసుకుని ఆ తర్వాత డిజిటల్‌లో నమోదు చేస్తున్నారని పలువురు తెలిపారు. అయిన ఈ ఓపీలో పనిచేసే సిబ్బంది వచ్చిన వైద్యులతో అసభ్య భాషనూ వాడుతున్నారని పలువురు తెలిపారు.

%-% ఫోన్ చేస్తేనే డాక్టర్ వస్తారు

24 గంటలు వైద్యసేవలు అందించాల్సిన ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండరు. దీంతో రోగులకు సరైన వైద్యసదుపాయాలు అందడం లేదు. రాత్రి వేళల్లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదు. అత్యవసర వైద్యం కోసం ఎవరైనా వస్తే సిబ్బంది ఫోన్ చేస్తే తప్ప వైద్యులు రావడంలేదనే ఆరోపణలున్నాయి. ప్రధాన రహదారుల్లో, ఇతర మార్గాల్లో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను వైద్యం నిమిత్తం 24 గంటల ఆస్పత్రికి వచ్చినా సరైనా చికిత్సలు అందించేందుకు వైద్యులు ముందుకు రావడంలేదు. రాత్రి వేళల్లో అయితే అది కూడా అందదు. క్షతగాత్రుడ్ని చూడకుండానే పరిస్థితి విషమంగా ఉందంటూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి కాని, సమీపంలోని ఏరియా ఆస్పత్రికి కాని రెఫర్ చేస్తుంటారు.

- పలువురు ద్వారా మాకు అందిన సమాచారం

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సక్రమంగా అందడంలేదు. ఎదో ఉందంటే ఉంది.. చూశామంటే చూశాం.. మందులు ఇచ్చామంటే ఇచ్చాం.. అన్న తీరుగా జిల్లాలోని ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుతున్నాయి. అత్యవసర చికిత్సలు అందించాల్సిన సమయంలో కనీసం నాడి పట్టే వారు కూడా ఉండటంలేదు. అత్యవసర సేవలు అందించడంలో ఘోరవైఫల్యం చెందుతున్నారనే విమర్శలున్నాయి. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం, సిబ్బంది కొరత వంటి వాటితో పాటు వైద్యులు, సిబ్బందిలో నిర్లక్ష్యం కూడా రోగుల పాలిట శాపంగా ఉంది. రూ.కోట్లు వెచ్చించి అన్ని హంగులతో గ్రామీణ ప్రాంతాల నుండి జిల్లా ఆసుపత్రికి వస్తున్నా నిరు పేదలకు, గర్భిణులకు కనీస వైద్యం కూడా అందడంలేదు. రూ.కోట్లు వెచ్చిస్తున్నా.. అందుకు తగ్గ స్థాయిలో సేవలు అందడంలేదు. ఇక గ్రామాల్లో అయితే వైద్యం అందుబాటులోనే ఉండటంలేదు. అనారోగ్యసమస్యలతో ఆరోగ్యకేంద్రాలకు వచ్చే డాక్టర్లు కనీసం చేతితో నాడిని సైతం పరీక్షించడంలేదనే విమర్శలున్నాయి. ఒకవేళ పీహెచ్‌సీలు ఉన్నా అక్కడకు వెళ్లే చికిత్సలు సకాలంలో సక్రమంగా అందుతాయా అంటే అనుమానమే. పీహెచ్‌సీల్లో వైద్యులు, సిబ్బంది ఎప్పుడు ఉంటారో వారికే తెలియదు. దీంతో వ్యయప్రయాసలకు ఓర్చి అక్కడకు వెళ్లి నిరాశతో వెనుతిరిగే బదులు ప్రత్యామ్నాయాలే మేలన్న భావనలో ప్రజలు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు కూడా చేయడంలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం అందక ప్రతి ఏటా ఎన్నో ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకూ మాత్రమే అది కూడా అంతంతమాత్రంగానే సేవలు అందుతున్నాయి. అత్యవసరమై వైద్యసహాయం కావాలని వచ్చిన వారికి కనీస సమాచారం కూడా ఇచ్చే వారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండరు. ప్రభుత్వ ఆసుపత్రిలో సక్రమంగా అందని వైద్య సేవలపై తరచూ ఉన్నతాధికారులు సమీక్షల్లో ఆగ్రహం వ్యక్తం చేసినా పట్టించుకున్న వారే లేరు.

## వక్ఫ్ సవరన చేయాలని ఆందోళన చేపట్టిన కేరళ క్రిస్టియన్ లు ...



సత్యమేవ జయతే – కేరళకేరళ : కేరళలోని ఎర్నాకుళం జిల్లాలోని మునంబంలో వక్ఫ్ బోర్డు అరాచకాలపై ఆంధోళనలు చేస్తున్నారు . అక్కడి క్రైస్తవుల నుండి వస్తున్న వ్యతిరేకతతో రోజు రోజుకు పెరుగుతున్న ఆందోళనలతో క్రైస్థవ సంఘాలు వక్ఫ్ బోర్డుకు వ్యతిరేఖంగా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు . చర్చ్ ఆస్తులు , భూములను ఎక్కువగా వక్ఫ్ బోర్డు లాక్కున్న ప్రాంతమైన సిరో మలబార్ చర్చి ఆదివారం రాష్ట్రంలోని 1,000 చర్చిలలో సంఘీభావ కార్యక్రమాలను నిర్వహించింది. చివరకు క్రిస్టియన్ లు కూడా మేల్కున్నారు .. సెక్యులర్ హిందువులు మాత్రం వక్ఫ్ బోర్డుకే సపోర్ట్ గా మాట్లాడుతున్నాడు.

## హెచ్.సి.యు విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జి అమానవీయం... మాజీ మెతుకు ఆనంద్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయొద్దని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హెచ్.సి.యూ విద్యార్థులు మరియు ప్రొఫెసర్లను గవర్నమెంట్ అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. అదేవిధంగా వారిపై లాటిచార్జి చేయడం అత్యంత హేయమైన చర్య. అన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి గారు, ప్రభుత్వ భూములను అమ్మ వద్దని చిలుక పలుకులు పలికి, ఇప్పుడు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు %ు% కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పూనుకోవటం దుర్మార్గం పేర్కొన్నారు

కెసిఆర్ గారి హయాంలో గ్రీన్ కవరేజ్ పెరిగి, ప్రపంచంలోనే హైదరాబాద్ పట్టణం గ్రీన్ సిటీగా గుర్తింపు పొందింది.

కెసిఆర్ గారు గవర్నమెంట్ లో హరితహారం జరిగితే, రేవంత్ రెడ్డి గవర్నమెంట్ లో హరిత సంహారం జరుగుతుంది.

రేవంత్ రెడ్డి గారి గవర్నమెంట్ వచ్చాక, గ్రీన్ కవరేజ్ తగ్గడం %ు% భూగర్భ జలాలు తగ్గడం చూస్తూ ఉంటే, భావితరాలకు సహజ సంపదను దూరం చేయడమే అనిపిస్తుంది.

కొన్ని దేశాలలో కలుషితమైన వాతావరణంతో ఇప్పటికే ఆక్సిజన్ క్లబ్బులు ఏర్పడటం మనం గుర్తుపెట్టుకోవాలి. అటువంటి పరిస్థితి మన దేశంలో, మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆడ రాక పాత గజ్జలు అన్నట్లు పరిపాలన చేతగాక, చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు, ఈ విధమైన చర్యలు చేయడం దారుణం.

మన హైదరాబాద్ పట్టణము మోస్ట్ లివబుల్ సిటీ గా గుర్తింపు పొందింది. దాన్ని అలాగే కొనసాగించే బాధ్యత మనందరి పైన ఉంది.

ఇప్పటికైనా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం అనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా తరపున డిమాండ్ చేశారు..



చదువుల పూదోటలో తోడేళ్ళ గుంపు పద్దది
సత్యమేవ జయతే – ౖరైటేడ్ బై , విక్రమ్ బత్తుల
చదువుల తల్లి పూదోట లో తోడేళ్ల గుంపు తొంగి చూస్తుంది
తల్లి రొమ్ములు గుద్ది గుణపం దింపేందుకు
మాటు వేసి కాపు కాసాయి
అడవినంతా ఆక్రమించి ఆనందపడాలని
విద్యాలయంలో విష నాగులు కోరలు చాచేందుకు వువిల్లుతున్నాయి
పాము కోరలు పీకేందుకు గాళం వేయవలసిన సమయం ఆసన్నమైంది
సావిత్రి భాయి పులే ఆశయాలను చిదిమేసేందుకు చిత్రవిచిత్ర వేషాలతో
తన్మయం చెందాలని పరితపిస్తున్నాయి
విద్యాలయంలో దూరిన విశనాగులను
కోరలు పీకి కాకుల గద్దలకేసి
గురిచూసి గుణపాఠం నేర్పాలి
ఆర్తనాదాలకు ఆజ్యం పోసిన పాలకులు
తోక ముడిచేలా యువతరం రంకెలేసి
తల్లి రుణం తీర్చుకోవాలి
చెవ చచ్చిన శవాలే చేతగాక నోరెళ్ళబెట్టి చూస్తాయ్
ప్రాణమున్న నీకు శవానికి తేడాలేదా
చలిచీమల కున్న తెగువ నీకు లేదాయే



రాబందులు గుంపు తల్లి
వడిపై చిల్లులు పడేలా గాట్లు
వేస్తుంటే
లక్షల ప్రాణాలు రోడ్డున పడ్డ
లక్ష్యసాధన మరచిన నీకు
రోశమెలా వస్తుందిలే
భారతమ్మ భుజాలపై
మరపిరంగులు మోపిన
ఉన్మాదాలకు ఊతమిస్తవా
అడవి తల్లి ఒడిలో
పురుడోసిన జింక పిల్ల వై
తొలకరి జల్లుకు తన్మయం
చెందిన మయూరమైవిప్లవ
శంఖం పూరించు
విజయఢంకా మ్రోగించు....

## సన్న బియ్యమును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చాపల శ్రీనివాస్ ముదిరాజ్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని రేషన్ షాప్ నెంబర్: 48 డీసీఎంస్ స్టాక్ పాయింట్ వద్ద తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ మరియు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమన్ని ప్రారంభం చేసిన వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రెడ్యానాయక్, శ్రీనివాస్ ముదిరాజ్, అసిఫ్, ఉస్మాన్, మాక్బుల్, శంకర్, విజయ్ కుమార్, ప్రవీణ్, నరేందర్, డీసీఎంస్ మేనేజర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఆ భూములు తిరిగి హెచ్‌సీయూకే అప్పజెప్పాలి



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం అప్పజెప్పే ప్రయత్నాలను చేస్తుందని సీపీఎం పార్టీ నాయకులు మండిపడ్డారు. ఆ భూములు తిరిగి హెచ్‌సీయూకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ వద్ద నిరసన తెలిపిన సీపీఎం రాష్ట్ర నాయకుల అరెస్ట్‌లను నిరసిస్తూ బుధవారం సీపీఎం పార్టీ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మటం ద్వారా ఆర్థిక వ్యవస్థను నడపాలని భావించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. వెంటనే అలాంటి ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు జె. వెంకటేష్ మాట్లాడుతూ హెచ్.సి.యు భూములను కాపాడుకునేందుకు స్థానిక విద్యార్థి సంఘం వీరోచితంగా పోరాడుతున్నదని, సీపీఎం పార్టీ వారి పోరాటానికి అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఇప్పటికైనా తప్పును గ్రహించి సదరు భూములను యూనివర్సిటీకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రేటర్ హైదరాబాద్ సెంటర్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ జ్యోతి, ఎం. శ్రీనివాసరావు, ఎం.మహేందర్, కే.ఎన్ రాజన్న, ఆర్. వెంకటేష్, జే. కుమారస్వామి, జి. కిరణ్, జి.నరేష్, అశోక్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : జనాభాలో 10శాతం ఉన్న లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకట్ బంజారా హెచ్చరించారు. మంత్రివర్గ విస్తరణలో భాగంగా లంబాడాకు ఖచ్చితంగా మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన విద్యార్థి సంఘం, లంబాడా హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసం ముట్టడికి యత్నించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం 36నుంచి సీఎం నివాసం వైపుకు ప్లకార్డులతో వెళు న్న గిరిజన సంఘం నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో మోహరించిన పోలీసులు సంఘాల నేతలను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నేతలు వెంకట్ బంజారా,లోకేష్ నాయక్, సైదానాయక్, తదితరులు మాట్లాడుతూ.. లంబాడాల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంత్రివర్గంలో లంబాడా నేతకు మంత్రి పదవి ఇవ్వకపోతే సీఎం రేవంత్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో కొడండల్‌లో ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు రమేష్ నాయక్, రోహిత్ పవార్, ఆరుణ్ శ్రీరాం, పరుశరామ్‌నాయక్, పున్ని బాయ్, అచ్చి బాయ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాలమేరకు. మార్కెట్ కమిటీ చైర్మన్.ఎట్క మహేందర్రెడ్డి సమక్షంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత సన్నబియ్యం కార్యక్రమం ప్రారంభించిన గ్రామ అద్యక్షుడు . పి బంద్యయ్యా.మరియు మాజీ ఉప్ప సర్పంచ్. కావాలి అబ్రహం సీనియర్ నాయకులు పి. విజయరావు. యాదయ్య %ఎష్ట్ర%.నారాయణ.ప్రవీణ్.ప్రకాష్.సాయిలు.%జూజూష% సేన జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్. కవాలి నర్సింలు. తది తరులు పాల్గొన్నారు. విలేజ్ దేవరంపల్లి. మండల్ మోమిన్ పెట్. వికారాబాద్ జిల్లా.

# కంచె గచ్చి భూములపై నిజనిర్ధారణ నివేదిక పంపండి..



## రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశం

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే నిజ నిర్ధారణ నివేదిక పంపాలని రాష్ట్ర అటవీశాఖ అధికారులను కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఇప్పటికే ఉన్న కోర్టు తీర్పులను పరిగణంలోకి తీసుకోని ముందుకు వెళ్లాలని సూచించింది. అటవీ చట్టానికి లోబడి వెంటనే చర్యలు తీసుకోవాలని.. వాస్తవధార నివేదికతో పాటు సంబంధిత శాఖ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జీ నగేశ్, రఘునందన్ రావు ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కలిసిన విషయం తెలిసిందే. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు పర్యావరణ, హెరిటేజ్ భూములని తెలిపారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు ఈ భూములు ఎంతో ప్రయోజనకరం కాబట్టి అనేక రకాల ఔషధ మొక్కలు, వివిధ పక్షి జాతులతో ఆ ప్రాంతమంతా అలరారుతున్నదని చెప్పారు. ఇంతటి విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్‌గా మార్చి రూ.వేలకోట్లు దండుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. హెచ్‌సీయూ విద్యార్థులతో పాటు హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌కు తెలిపారు. వెంటనే కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని, ఆ భూములను పరిరక్షించాలని కోరిన విషయం తెలిసిందే.

## ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో పార్టీ అధినేత కేసిఆర్ రజతోత్సవ సన్నాహక సమావేశం





సత్యమేవజయతేబితెలంగాణబీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం ఎర్రవెల్లి నివాసంలో. సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారి జీవన్ రెడ్డి, ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ అత్యంత సంపన్న మహిళగా సావిత్రి జిందాల్.. ఆమె ఆస్తులెంతంటే ?



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ న్యూఢిల్లీ: ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా రిలీజైంది. ఆ లిస్టులో అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. టాప్ టెన్ ఇండియన్ బిలియనీర్ల జాబితాలో ఆమె మూడవ స్థానంలో ఉన్నారు. ఓపీ జిందాల్ గ్రూపు ఓనర్‌గా ఆమె ఉన్నారు. ప్రస్తుతం ఆమె హర్యానాలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఫోర్బ్స్ బిలియనీర్స్ 2025 జాబితాలో రిచెస్ట్ ఇండియన్ వుమెన్‌గా నిలిచారు. ఆమె ఆస్తుల విలువ సుమారు 35.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆ జాబితాలో వెల్లడించారు. ముకేశ్ అంబానీ, గౌతం అదానీ తర్వాత ఆ జాబితాలో సావిత్రి మూడవ స్థానంలో ఉన్నారు. టాప్ 10 భారత బిలియనీర్లలో ఉన్న ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. స్టీల్, పవర్, సిమెట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రి చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. ఆమె భర్త ఓం ప్రకాశ్ జిందాల్ ఆ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపీ జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నాలుగురు కుమారులకు విభజించారు.

ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ .. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారం చేస్తున్నాడు. ఎంజీ మోటారు ఇండియా ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలో 35 శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జిందాల్.. జిందాల్ స్టీల్, పవర్ చూసుకుంటున్నారు.ఇండియాలో బిలియనీర్ల జాబితాలో కొత్తగా అయిదుగురు చేరారు. భారతీయ బిలియనీర్ల మొత్తం ఆస్తుల విలువ 941 బిలియన్ల డాలర్లు. గత ఏడాదితో పోలిస్తే ఇది తగ్గింది. స్టాక్, కరెన్సీ వడిదిడుకులతో విలువ తగ్గినట్లు భావిస్తున్నారు.

## ఉపాధ్యాయుడి పదవి విరమణ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ అప్తుడు ఉపాధ్యాయుడు బైరు సంగయ్య రిటైర్మెంట్ ఫంక్షన్ మాసన్ పల్లి ఫంక్షన్ హాల్ లో పాల్గొన్న డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ పాల్గొని పదవీ విరమణ పొందిన సంగయ్యకి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు పదవీ విరమణ చేసిన సంగయ్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.వారితో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచయ్య,మాజీ జెడ్పిటిసి గుండు మోహన్, దేవిదాస్,మల్లొడ్డి తుకారం నాయకులు బాలరాజ్, నాగరాజ్, తోటి సహచర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మా హక్కు

### - హెచ్‌సీయూలో పోరాటం ఆపేదేలే అంటున్న విద్యార్థులు

### - రోజురోజుకూ ఉధృతమవుతున్న ఉద్యమం

- రేవంత్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : హెచ్‌సీయూలో విద్యార్థుల ఆందోళన ఉధృతంగా సాగుతున్నది. తరగతులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్దకు భారీ ర్యాలీగా తరలి వచ్చి అక్కడే బైఠాయించి కాంగ్రెస్ పాలనకు, సీఎం రేవంత్‌రెడ్డి నియంతృత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హెచ్‌సీయూ నుంచి పోలీసులు వెళ్లిపోవాలంటూ నినదించగా పోలీసులు, విద్యార్థులకు మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా విద్యార్థులను వర్సిటీలోకి నెట్టేసి ప్రధాన గేట్ మూసేయగా.. వారు విశ్వవిద్యాలయం లోపల టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగిస్తున్నారు. విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల యూనియన్లు మద్దతు తెలిపాయి.

ఇందులో భాగంగా మంగళవారం సీపీఎం, సీపీఐ, బీజేవైఎం, బీజేపీ, పీఎస్‌యూ స్టూడెంట్ యూనియన్ల ప్రతినిధులు సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోగా పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వాహనాల్లో పడేశారు. నార్సింగి, కొల్లూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో వర్సిటీ ప్రధాన గేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**ముమ్మరంగా సాగుతున్న పనులు..**

ఒకవైపు హెచ్‌సీయూ భూములను వేలం వేయవద్దంటూ వేలాది మంది విద్యార్థులు ఆందోళన చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం మాత్రం భారీ బందోబస్తు మధ్య వందలాది జేసీబీలతో అడవులను తొలగిస్తూ, వన్య ప్రాణుల నివాసాలను తుడిచేస్తూ వేగంగా పనులను కొనసాగిస్తున్నారు.

**వన్యప్రాణుల మృత్యువాత..**

యూనివర్సిటీలోని భూమ్నులు చదును చేస్తుండడంతో వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నారు. జేసీబీలతో పనులు చేస్తుండగా జింక మృతి చెందిందని విద్యార్థులు తెలిపారు. ప్రస్తుతం ఆ ఫొటోలు వైరల్‌గా మారుతున్నాయి. పచ్చని అడవి, జీవ వైవిధ్యం దెబ్బతింటుంటే తెలంగాణ సమాజం నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జంతు ప్రేమికులు, పర్యావరణవేత్తలు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు.

**ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి**

హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాల భూములను విశ్వవిద్యాలయానికే అప్పగించాలి. ఈ భూములను ఎలాగైనా చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యత నుంచి తప్పుకోవడం సిగ్గుచేటు. యూనివర్సిటీ భూముల కోసం ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దుర్మార్గం. శత్రువులపై యుద్ధానికి వెళ్లినట్లు ప్రభుత్వం బుల్డోజర్లతో దండెత్తడం ఎంతవరకు సమంజసం. రేవంత్‌రెడ్డి కుట్రలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలి.

%-% ఎమ్మెల్యే ముఠాగోపాల్

**మేం వ్యతిరేకం..**

భూముల అమ్మకానికి మేం వ్యతిరేకం..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్న విద్యార్థులను అరెస్టు చేయడం బాధాకరం. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల్లో ఎంతో జీవ వైవిధ్యం ఉన్నది. పర్యావరణానికి హాని కలిగించేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండటం ఎంతవరకు సమంజసం?. విద్యార్థుల పోరాటాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

%-% కృష్ణారావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే













## అన్నాన్ని పదే పదే వేడి చేసి తింటున్నారా..? అయితే జాగ్రత్త..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. అందరూ జంక్ ఫుడ్ తినేందుకు అలవాటు పడ్డారు. ఇండ్లలో వంట చేసుకుని తినే సమయమే చాలా మందికి లభించడం లేదు. ఇక కొందరు ఇంట్లో కేవలం అన్నం మాత్రమే వండుకుని బయట కూరలను కొని తెచ్చి తింటున్నారు. అందుకనే కర్రీ పాయింట్లు కూడా బోలెడన్ని వెలుస్తున్నాయి. ఇక చాలా మంది ఆహారాన్ని ఒకసారి వండిన తరువాత దాన్ని మళ్లీ మళ్లీ వేడి చేసి తింటుంటారు. తాజాగా వండిన ఆహారాన్ని చాలా మంది తినరు. ఉదయం చేసింది మిగిలిపోయిందని మధ్యాహ్నం తింటారు. మధ్యాహ్నం వండింది మిగులుతుందని రాత్రి తింటారు. మళ్లీ రాత్రి వండింది ఉదయం తింటారు. ఇలా ఈ చక్రం కొనసాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో కొందరు ఎప్పటికప్పుడు వండిన ఆహారాన్ని అసలు తినరు. అయితే ఇది మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మారిన జీవనశైలి..**

ప్రస్తుతం చాలా మంది జీవన విధానం మారిపోయింది. తాజాగా వండుకుని తినే సమయం లభించడం లేదు. దీంతో ఒకసారి వండిన ఆహారాలనే మరోమారు వేడి చేసి తింటున్నారు. అలాగే వేపుళ్లకు వాడిన నూనెను ఇతర పదార్థాల తయారీకి కూడా ఉపయోగిస్తున్నారు. కూరలు, మాంసాహారం వంటివి మిగిలిపోతే ఫ్రిజ్‌లో పెట్టి వాటిని మరుసటి రోజు వేడి చేసుకుని తింటున్నారు. ఇలా చాలా మంది జీవనశైలి మారిపోయింది. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తాయి. ముఖ్యంగా గుండెకు చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండుగలు లేదా ఇంట్లో ఇతర



సమయాల్లో కొన్ని సార్లు పిండి వంటలు చేస్తుంటారు. ఇందుకు గాను పెద్ద కడాయిని కూడా పెడతారు. దాని నిండా నూనెను పోసి దాంతో రకరకాల పిండి వంటలను తయారు చేస్తారు.

**ఆయిల్‌ను పదే పదే వేడి చేయకూడదు..**

అయితే అలా మిగిలిపోయిన నూనెను వేడి చేస్తే అందులో విష పదార్థాలు తయారవుతాయి. ఈ నూనెతో తయారు చేసే పదార్థాలను తింటే గుండె జబ్బులు వస్తాయి. నాడీ మండల వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా చాలా వరకు రహదారుల పక్కన బండ్లపై లేదా రెస్టారెంట్లు, హోటల్స్‌లో అమ్మే ఆహారం పట్ల జాగ్రత్తగా ఉండాలి. స్వీట్లు, బజ్జీలు వంటి పదార్థాలను తినేటప్పుడు జాగ్రత్త వహించాలి. పదే పదే వేడి చేసిన నూనెను ఉపయోగించి చాలా మంది వీటిని తయారు చేస్తారు. అలాంటి పదార్థాలను తింటే స్వయంగా రోగాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. ఇంట్లో వాడే సోయా, వెజిటబుల్ ఆయిల్స్‌ను పదే పదే వేడి చేసి ఉపయోగించకూడదు. అలాగే నెయ్యి, డాల్డా, కొబ్బరినూనె, పల్లి నూనె వంటి నూనెలను రెండోసారి వేడి చేసినా వాటి స్వభావంలో పెద్దగా మార్పు రాదు. కనుక వీటిని రెండోసారి వేడి చేసి వాడవచ్చు. ఆ తరువాత వాడకూడదు.

**అన్నాన్ని ఇలా వేడి చేసి తినాలి..**

ఏవైనా వంటకాలను చేసేటప్పుడు సాధారణంగా చిన్న కడాయిని ఉపయోగించాలి. దీంతో నూనె తక్కువగా పడుతుంది. నూనె వృథా కాకుండా అరికట్టవచ్చు. ఇక చాలా మంది ఇండ్లలో రోజూ ఎంత కొంత అన్నం మిగులుతుంది. దాన్ని కాస్త వేడి చేసి తింటారు. కానీ వేడి చేస్తే సరిగ్గా వేడి చేయాలి. కొద్దిగా నీళ్లను చల్లి కుక్కర్‌లో పెట్టి ఒక విజిల్ వచ్చే వరకు ఉడికించాలి. దీంతో ఏమైనా బ్యాక్టీరియా ఉంటే పోతుంది. అన్నాన్ని ఇలా వేడి చేసి ఒకసారి తినవచ్చు. అలాగే ఆహారాన్ని వీలైనంత వరకు వేడిగా ఉన్నప్పుడే తినాలి. అలా అయితేనే మనకు పోషకాలు లభిస్తాయి. ఆలస్యం చేసే కొద్దీ అందులో ఉండే పోషక విలువలు నశిస్తాయి. బ్యాక్టీరియా కూడా చేరుతుంది. అలాంటి ఆహారాన్ని తింటే రోగాల బారిన పడాల్సి వస్తుంది. ఇలా ఆహారాలను వేడి చేసి తినే విషయంలో జాగ్రత్తలను పాటించడం అవసరం.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## నారాయణఖేడ్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

సత్యమేవజయతేబినారాయణఖేడ్‌తొలి తెలుగు బహుజన చక్రవర్తి గోల్కొండ కోటలో హస్తగతం చేసుకుని, ముస్లిం రాజును నేల నాకించి పాలన చేసిన మొనగాడు.

మొగలాయిూ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం,పీడిత వర్గ పోరాట యోధుడు, గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడు.చదువు లేకున్నా సామాన్యుడు అసామాన్యమైన పోరాటం చేసి రాజ్యాన్ని ఏలచ్చో నేర్పన చరిత్ర కారుడు మొదటి బహుజన నాయకుడు 21 కోటలు కట్టి బహుజన రాజ్యం విముక్తి చేసిన మొట్టమొదటి స్వతంత్ర రాజు పెన్నా నది భీమా నది మధ్య ప్రాంతాన్ని పాలించిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారి చరిత్రను స్మరిస్తూ బుధవారం నాడు నారాయణఖేడ్ లో ఘనంగా నివాళులు అర్పించినా గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, అంజా గౌడ్,అంబదాస్ గౌడ్, శంకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ ప్రభాకర్ గౌడ్,సురేష్ గౌడ్,అరవింద్, లోకేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆకాశ్ అంబానీ



సత్యమేవ జయతే - తిరుపతి

తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆకాశ్ అంబానీకి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆకాశ్ అంబానీ తిరుమలలోని ఎస్వీ గోశాలను సందర్శించారు. అక్కడ గోపూజ చేసి.. గోమాతకు దాణ సమర్పించారు.

## గసగసాలతో ఇలా చేస్తే పడుకున్న వెంటనే నిద్ర పడుతుంది.. ఇంకా బోలెడు ఉపయోగాలు.



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు గసగసాలను మనం ఎంతో కాలం నుంచి వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. చాలా వరకు మసాలా కూరల్లో గసగసాలను వేస్తుంటారు. దీంతో వంటలకు చక్కని వాసన, రుచి వస్తాయి. గసగసాలనే పాపీ సీడ్స్ అంటారు. గసగసాలు సహజంగానే మత్తును కలిగించే పదార్థం. కనుక వీటిని చాలా మంది ఉపయోగించరు. అయితే వీటిని పండించాలంటే మాత్రం లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. గసగసాల శాస్త్రీయ నామం ఓపియం పోపీ. మత్తు మందు గుణాలు ఉంటాయి. కనుకనే కేవలం కొందరు మాత్రమే గసగసాలను పండిస్తారు. గసగసాలను పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. గసగసాల నుంచి తీసిన నూనెను కూడా వాడుతారు. దీన్ని కొన్ని రకాల ఆహార పదార్థాల్లో కలుపుతారు.

**పురుషులకు మేలు..**

గసగసాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం ప్రకారం గసగసాలు అనేక అనారోగ్య సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. 10 గ్రాముల గసగసాలను కొంచెం నీటితో కలిపి మెత్తగా నూరి అర కప్పు పాలలో కలిపి అందులో 20 గ్రాముల పటిక బెల్లం పొడి కలిపి రోజుకు 2 సార్లు తాగాలి. దీంతో పురుషుల్లో శృంగార సామర్థ్యం పెరుగుతుంది. వీర్యం తయారవుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. గసగసాలు మన శరీరానికి చలువ చేస్తాయి. 10 గ్రాముల గసగసాలను తీసుకుని కొంచెం నీళ్లతో కలిపి నూరి తగినంత పటిక బెల్లం కలిపి రోజూ తినాలి. దీంతో శరీరంలో ఉండే వేడి తగ్గిపోతుంది. శరీరానికి చల్లదనం లభిస్తుంది. వేసవిలో ఈ మిశ్రమం శరీరానికి చలువ చేస్తుంది. వేసవి తాపం నుంచి బయట పడవచ్చు. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**జుట్టు సమస్యలకు..**

చుండ్రుతోపాటు ఇతర జుట్టు సమస్యలను తగ్గించేందుకు కూడా గసగసాలు పనిచేస్తాయి. గసగసాలను నీటిలో లేదా పాలలో నానబెట్టాలి. అనంతరం వాటిని రుబ్బి మెత్తని పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు బాగా పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక కుంకుడుకాయల రసంతో తలస్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తుంటే తలలో ఉండే కురుపులు తగ్గిపోతాయి. చుండ్రు నుంచి విముక్తి లభిస్తుంది. తలలో ఉండే దురద, బ్యాక్టీరియా, ఫంగస్ నశిస్తాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి. గసగసాలు 10 గ్రాములు, యాలకులు 10 గ్రాములు, సోంపు గింజలు 10 గ్రాములను తీసుకుని నీళ్లతో కలిపి మెత్తగా నూరాలి. అందులో 60 గ్రాముల ఆవు నెయ్యి కలిపి నీరు ఇగిరి నెయ్యి మిగిలే వరకు చిన్న మంట మీద మరగబెట్టాలి. తరువాత దించి వడబోసి నిల్వ చేయాలి. దీన్ని రోజూ తలకు రాసుకోవాలి. ఇలా చేస్తుంటే తల దిమ్ముగా ఉండడం, తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యలు తగ్గుతాయి.

**జీర్ణ సమస్యలకు..**

నీళ్లు లేదా జిగట విరేచనాలు అవుతున్న వారు గసగసాలను వాడితే ఉపశమనం లభిస్తుంది. గసగసాలు 10 గ్రాములు, పటిక బెల్లం 20 గ్రాములు కలిపి మెత్తగా నూరి నిల్వ చేయాలి. దీన్ని పూటకు 5 గ్రాముల మోతాదులో తీసుకుని 20 గ్రాముల వెన్నలో కలిపి తింటుండాలి. ఇలా రోజుకు 2 లేదా 3 పూటలు తినాలి. దీంతో రక్తం లేదా నీళ్లు, జిగట విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. గర్భిణీలు కూడా ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. అన్నంలో పెరుగు కలిపి తింటే ఇంకా త్వరగా ఉపశమనం లభిస్తుంది. గసగసాలను దోరగా వేయించి దంచి చూర్ణం చేసి 2 పూటలా పూటకు 5గ్రాముల నుంచి 10 గ్రాముల మోతాదుగా అన్నంలో కలిపి తింటుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. విరేచనాల నుంచి కూడా బయట పడవచ్చు. రాత్రి పూట పాలలో కాస్త గసగసాల పొడి కలిపి తాగితే నిద్ర చక్కగా పడుతుంది. మనస్సు ప్రశాంతంగా మారి నిద్ర చక్కగా వస్తుంది. గసగసాలను వేడి చేసి వస్త్రంలో చుట్టి వాసన పీలుస్తున్నా నిద్ర పడుతుంది. ఇలా గసగసాలతో అనేక చిట్కాలను పాటించవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## నారాయణఖేడ్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌తొలి తెలుగు బహుజన చక్రవర్తిగోల్కొండ కోటలో హస్తగతం చేసుకుని, ముస్లిం రాజును నేల నాకించి పాలన చేసిన మొనగాడు.మొగలాయిూ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం,పీడిత వర్గ పోరాట యోధుడు, గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగురవేసిన గెరిల్లా పోరాట యోధుడు.చదువు లేకున్నా సామాన్యుడు అసామాన్యమైన పోరాటం చేసి రాజ్యాన్ని ఏలచ్చో నేర్పన చరిత్ర కారుడు మొదటి బహుజన నాయకుడు 21 కోటలు కట్టి బహుజన రాజ్యం విముక్తి చేసిన మొట్టమొదటి స్వతంత్ర రాజు పెన్నా నది భీమా నది మధ్య ప్రాంతాన్ని పాలించిన శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారి చరిత్రను స్మరిస్తూ బుధవారం నాడు నారాయణఖేడ్ లో ఘనంగా నివాళులు అర్పించినా గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, అంజా గౌడ్,అంబదాస్ గౌడ్, శంకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్ ప్రభాకర్ గౌడ్,సురేష్ గౌడ్,అరవింద్, లోకేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్....



.బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో నూతనంగా 22,404 రేషన్ కార్డులను మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నరు
సత్యమేవ జయతే

## కొండాపూర్ ఆర్ఐ సస్పెన్షన్. తహసిల్దార్ బదిలీ. భూమి వారసత్వ బదిలీ సందర్బంగా తప్పుడు పంచనామా చేయటం పట్ల కలెక్టర్ ఆగ్రహం.

సక్సేషన్ (పౌతి ) చనిపోయిన వారి పేరు మీద, బతికి ఉన్న వారసుల పేరు మీద తప్పుడు పంచనామా చేసినందుకు
కొండాపూర్ ఆర్ఐ మహాదేవ్ సస్పెన్షన్ , పర్యవేక్షణ లో నిర్లక్ష్యం కారణం గా తాసిల్దార్ ఏస్తేరు అనిత ను నారాయణఖేడ్ ఆర్ డి ఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొండాపూర్ మండలం లో ఆర్ ఐ తప్పుడు పంచనామా నివేదిక ఆధారంగా తహసిల్దార్ పర్యవేక్షణ లో నిర్లక్ష్యం కారణం గా వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. ఈ విషయం కలెక్టర్కు బాధితులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన కలెక్టర్ , ఆర్ ఐ ని సస్పెన్షన్ చేస్తూ తాసిల్దార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు.

## కోట్ పల్లి చెరువు ప్రక్కన గుర్తు తెలియని మహిళా మృతి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. పెద్దేముల్ మండల కేంద్రం లో కోటిపల్లి చెరువు నీటి కాలువ లో ఒక గుర్తు తెలియని మహిళ చనిపోయి ఉంది.
ఆమె వయస్సు సుమారు 35 ఉండచ్చు.
ఆ మహిళ మొహం పై పెట్రోల్ పోసి కాల్చినట్లు ఉంది.ఆమె ఎడమ చేతి మణికట్టు మీద యశోద అని పచ్చబొట్టు తెలుగు లో కలదు ,ఆమె ఒంటి మీద ఎరుపు రంగు జాకెట్ ,పింక్ రంగు లంగా ,మరియు శవం పక్కల ఎరుపు మరియు పింక్ రంగు గల పూల చీర కలదు ,ఆమె ఎత్తు 5'3 అడుగుల ,ఆమె రంగు చామన ఛాయ కలదు
ఎవరైనా ఈ మహిళను గుర్తినట్లయితే
%ూవనునవఎబశ్రీ ూ× 8712670053
ఝఅఒబతీ తీబతీఝశ్రీ జ× 8712670051
ఝఅఒబతీ ఱూ 8712670017
%నెంబర్ల కు కాల్ చెయ్యగలరని మనవి

## జపాన్‌లో భారీ భూకంపం.. మయన్మార్ లో 3 వేలకు చేరిన మృతులు..

జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. బుధవారం రాత్రి 7.30గంటల సమయంలో క్యుషు కోస్టల్ ప్రాంతంలో భూ ప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.2గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ప్రాణ నష్టం జరగనట్లు తెలుస్తోంది.

మరోవైపు మయన్మార్ దేశంలో భారీ భూకంపం పెను విధ్వంసమే సృష్టించింది. గత శుక్రవారం మయన్మార్ లో సంభవించిన భూప్రకంపనల కారణంగా దాదాపు మూడు వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 5 వేల మంది గాయపడ్డారు.వందల మంది ప్రజలు నిరాశ్రు లయ్యారు.పెద్ద ఎత్తున ఇండ్లు కుప్పకూలిపోయాయి.

# బిఆర్ఎస్ లోనే కొనసాగుతాం.. - బహుజన బిడ్డ బాసు హనుమంతు



**బహుజన బిడ్డ బాసు హనుమంతు నాయకత్వంలో పనిచేస్తాం..**

**- కేటీదోడ్డి మాజీ ఎంపీపీ మనోరమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రధర్ రావు**

సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : తాజా %డ% మాజీ ఎంపీపీ మనోరమ్మ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు బాసు శ్యామల,హనుమంతు నాయుడు గారు
ఈరోజు గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండల తాజా%డ%మాజీ ఎంపీపీ మనోరమ్మ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు గారిని మాజీ జడ్పీటీసీ,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు బాసు శ్యామల హనుమంతు నాయుడు గారు మర్యాదపూర్వకంగా కలిశారు... ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ లోనే కొనసాగుతామని వారు ఓ ప్రకటనలో తెలిపారు...
ం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తము ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు... గౌరవ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బాసు హనుమంతు నాయుడు గారి నాయకత్వంలో మేము పని చేసి, గద్వాల లో మరోసారి గులాబీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తామని వారు వెల్లడించారు.... అదే, విధంగా,హనుమంతు నాయుడు మాట్లాడుతూ...రాబోయే రోజులో నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలుద్దామని వారన్నారు... ఆరు గ్యారెంటీ లంటూ ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు.... ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రశ్నించి,ఎప్పటికప్పుడు ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలని అన్నారు...ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు మోనేష్,వెంకటేష్ నాయుడు,శేఖర్ నాయుడు,ఎస్ రాము నాయుడు,శ్రీరాములు, తిరుమలేష్,రాజు నాయుడు,ముని మౌర్య,%నతీ% రాజు,గంగన్ పల్లి గ్రామ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, సామెల్,రవీందర్ నాయుడు,కామేష్,రాజు, చంద్ పాషా,మల్లేష్,గోవిందు రెడ్డి,పెద్ద రంగన్న,నర్సింహులు,గోకరి సబ్,ఆశప్ప, గోవిందు,శ్రీనివాసులు,రంగన్న,కృష్ణ,బొజ్జన్న,తాయప్ప,మైబ్,జయన్న,%ఎ%.గోకరన్నా,జమ్మన్న మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి,ఎస్టి కేసులో నిందితునికి జీవిత ఖైదు - జిల్లా ఎస్పీ %నారాయణ రెడ్డి,...



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..2017 సంవత్సరంలో కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి, ఎస్టి నేరంలో నిందితునికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ గౌరవ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ శ్రీమతి ఎం. భవానీ గారు ఈ రోజు తీర్పు ప్రకటించారు అని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.
కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి .తేదీ: 30.03.2017 రోజు ఉదయం 06.00 గంటల సమయంలో కోట్‌పల్లి గ్రామంలోని కత్వ క్రింది ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవం ఉందని తెలుసుకొని ఫిర్యాదుదారుడు దొరటి నర్సయ్య (%=/శీ% కోట్‌పల్లి గ్రామం) గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ శవాన్ని తన తమ్ముడి భార్య ఆడవమ్మగా గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసును హత్య (%ఖ/ూవఎ 302 ఞూజ%) మరియు ఎస్సి/ఎస్టి (%ూవఎ 3(2)(ఒ) ూట ూజ/ూ ూూ% 2015) సెక్షన్ల కింద మార్పు చేసి , అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ గారు దర్యాప్తు నిర్వహించి, నిందితుడు ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి: యాదయ్య, లింగంపల్లి గ్రామం, కోట్‌పల్లి మండలం) హత్యకు పాల్పడ్డాడని నిర్ధారించి అతన్ని అరెస్ట్ చేశారు.
అనంతరం కోర్టులో అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ గారు దర్యాప్తు పత్రాలు సమర్పించగా, వాదోపవాదనలు విన్న గౌరవ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్ట్) జడ్జ్ శ్రీమతి ఎం. భవానీ గారు నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా పీపీ లు ఎస్.ప్రతాప్ రెడ్డి, %+%. భద్రాద్రి లు, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ %ఱూ% శిరీష రాఘవేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, ప్రస్తుత ఐఓ(వికారాబాద్ %ఱూ%) ఎన్. శ్రీనివాస్ రెడ్డి గారు, కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ మరియు లైసానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సిడిఓ మహేశ్వర్ రెడ్డి పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,%ఞూ% అభినందించడం జరిగింది.

# హైదరాబాద్ నుండి బెంగళూరు, చెన్నైకి కేవలం 2 గంటల్లోనే.. విమాన ప్రయాణానికి పోటీగా హైస్పీడ్ రైలు



%ఎఅస్త్రష్ట ూజూవవస =ఝఅశ్రీ%: సంస్థ రిమోట్ సెన్సింగ్ అధ్యయనాలు, జియోలాజికల్ మ్యాపింగ్, ప్రధాన వంతెనలు, వయాడక్ట్‌ల కోసం డ్రిల్లింగ్, రెండు కారిడార్‌లలో నేల, రాతి నమూనాల ప్రయోగశాల పరీక్షలను నిర్వహిస్తుందని టెండర్‌లో పేర్కొన్నారు. 350 కి.మీ. వరకు వేగాన్ని అందుకోవడానికి రూపొందించిన ఈ కారిడార్లు ప్రారంభంలో..
%హైదరాబాద్ నుండి బెంగళూరు, చెన్నైలకు రైలు ప్రయాణం త్వరలో వేగం పరంగా విమాన ప్రయాణానికి పోటీగా మారవచ్చు. రెండు హై-స్పీడ్ రైలు కారిడార్లను అభివృద్ధి చేయాలనే కేంద్రం ప్రతిష్టాత్మక ప్రణాళిక ప్రయాణ సమయాన్ని దాదాపు 10 గంటలు తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. రైళు గంటకు 320 కి.మీ వేగంతో నడుస్తాయని భావిస్తున్నారు. ఈ హై-స్పీడ్ రైళ్లు హైదరాబాద్ నుండి బెంగళూరుకు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అలాగే చెన్నైకి 2 గంటల 20 నిమిషాల్లోనే చేరుకోవచ్చని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. ప్రస్తుతం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బెంగళూరు, చెన్నైకి విమానాలు వరుసగా 1 గంట 15 నిమిషాలు, 1 గంట 20 నిమిషాల సమయం పడుతుంది. అయితే రైలు ప్రయాణ సమయాలతో పోలిస్తే విమానాశ్రయం నుంచి ఇతర నగరాల కేంద్రాలకు మారడం వంటివి పరిగణనలోకి తీసుకుంటే మొత్తం ప్రయాణ సమయం 2-3 గంటలకు పెరుగుతుంది.హైదరాబాద్-చెన్నై కారిడార్ 705 కి.మీ. విస్తరించాలని ప్రతిపాదించగా, హైదరాబాద్-బెంగళూరు మార్గం 626 కి.మీ. ఉంటుంది. ప్రభుత్వ రంగ సంస్థ, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ అయిన %=×ుజూ% లిమిటెడ్, తుది స్థాన సర్వే కోసం టెండర్లను ఆహ్వానించింది. ఇందులో ప్రాజెక్ట్ నివేదిక (%ఱూ=%), అలైన్‌మెంట్ డిజైన్, ట్రాఫిక్ అంచనాలు, ఇంజనీరింగ్ డాక్యుమెంటేషన్ ఉన్నాయి. సర్వే, అంచనాకు రూ.33 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

ఇది కూడా చదవండి: %ఞూ% 2025: ఐపీఎల్ ప్రియులకు గుడ్‌న్యూస్.. 90 రోజుల ఉచితం జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ గడువు పొడిగింపు!
అయితే వందేభారత్, సాధారణ రైళ్లకు ఉండే పట్టాలు.. హైస్పీడ్ రైళ్లకు ఉండే పట్టాలు వేరు. ఈ కొత్త కారిడార్లు ప్రత్యేకంగా హై-స్పీడ్ రైళ్ల కోసం ఉంటాయి. ఈ డిజైన్ ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ కారిడార్‌ను ప్రతిబింబిస్తుంది. ఇది ప్రస్తుతం బుల్లెట్ రైలు కార్యకలాపాల కోసం అభివృద్ధిలో ఉంది. ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్ట్ 2015 లో దాని సాధ్యాసాధ్యాల అంచనాను, 2021 లో నిర్మాణాన్ని ప్రారంభించినప్పటికీ, 2028 నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని అంచనా వేయగా, హైదరాబాద్ కారిడార్లు తుది రూపం పొందడానికి దాదాపు 15 సంవత్సరాలు పట్టవచ్చని దక్షిణ మధ్య రైల్వే (%ూజ=%) సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు.

ఎంపిక చేసిన సంస్థ రిమోట్ సెన్సింగ్ అధ్యయనాలు, జియోలాజికల్ మ్యాపింగ్, ప్రధాన వంతెనలు, వయాడక్ట్‌ల కోసం డ్రిల్లింగ్, రెండు కారిడార్‌లలో నేల, రాతి నమూనాల ప్రయోగశాల పరీక్షలను నిర్వహిస్తుందని టెండర్‌లో పేర్కొన్నారు. 350 కి.మీ. వరకు వేగాన్ని అందుకోవడానికి రూపొందించిన ఈ కారిడార్లు ప్రారంభంలో 320 కి.మీ. వేగంతో పనిచేస్తాయి. భవిష్యత్తులో మల్టీ-ట్రాకింగ్ కోసం నిబంధనలతో కూడిన ఎలివేటెడ్ ట్రాక్‌లు ఇప్పటికే ఉన్న బ్రాడ్ గేజ్ రైల్వే కారిడార్‌లతో పాటు నిర్మించనున్నారు.

## ఎడిటోరియల్

# ఇరాన్‌పై ట్రంప్ ఉరుములు

అడుసు తొక్కనేల, కాలు కడగనేల అనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్‌కు అతికినట్లుగా సరిపోతుంది. ఎందుకంటే, అధికారపగ్గాలు చేపట్టిననాటినుంచీ ఆయన చేస్తున్న పని అదే. తాజాగా ఇరాన్ విషయంలోనూ అదే జరుగుతోంది. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబు దాడికి సైతం వెనుకాడబోమంటూ ఆయన హెచ్చరిస్తున్నారు. అణ్వాయుధాలు సమకూర్చుకునే దిశగా ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని భారీయెత్తున చేపట్టడం అమెరికాకు, దాని మిత్రదేశం ఇజ్రాయెల్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే, ఇరాన్ ఎందుకిలా చేస్తోందని ప్రశ్నించుకుంటే అందుకు ట్రంప్ మహాశయుడే కారణమని చెప్పకతప్పదు.ఒకప్పుడు ఇరాన్ అణ్వాయుధాల తయారీయే లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా శుద్ధిచేసిన యురేనియం నిల్వలను భారీగా సమకూర్చుకోవడం మొదలుపెట్టింది. దాంతో, అమెరికాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షల కొరడా ఝుళిపించాయి. అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇరాన్ మెడలు వంచి అణు ఒప్పందానికి తల వంచేలా చేయగలిగారు. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యత్వ దేశాలు, జర్మనీ, యురోపియన్ యూనియన్‌లతో ఇరాన్ 2015లో కుదుర్చుకున్న అణు ఒప్పందం ఎంతో కీలకమైనది. ఈ ఒడంబడిక మేరకు ఇరాన్ 3.67 శాతానికి మించి యురేనియాన్ని శుద్ధి చేయబోనని హామీ ఇచ్చింది. దరిమిలా, పాశ్చాత్య దేశాలు తమ ఆంక్షలను ఉపసంహరించుకోవడంతో ఇరాన్ తెరిపినపడింది. అయితే, ట్రంప్ తొలిసారి అధికారంలోకి రాగానే 2018లో ఈ ఒప్పందాన్ని కాలరాచి, ఏకపక్షంగా బయటకు వచ్చేశారు.దీంతో ఇరాన్ మళ్లీ తన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఇది గమనించిన ట్రంప్, ఇరాన్‌ను మళ్లీ అణు ఒప్పందానికి రమ్మంటూ ఒత్తిడి చేస్తున్నారు. మొదటిసారి కుదిరిన అణు ఒప్పందంనుంచి ఆయన వెనకాముందూ ఆలోచించకుండా బయటకు రాకపోతే, ఈ పరిస్థితి తలెత్తేది కాదు కదా. వాస్తవానికి ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చాక, ఇరాన్ పై అనేక ఆంక్షలు విధించారు. ఫలితంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఇక ఆయన రెండోసారి గెలిచాక, ఇరాన్ పతనం మరింత వేగం పుంజుకుంది. గత పదేళ్లలో ఆ దేశ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. 2015లో డాలర్‌తో మారకం విలువ 32 వేల రియాల్స్ కాగా, ప్రస్తుతం అది పది లక్షల రియాల్స్‌కు పడిపోయింది. అణు ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవడంతోపాటు పశ్చిమ దేశాలు కూడా ఇరాన్ పై ఆర్థిక ఆంక్షలు విధించిన ఫలితమిది. ప్రపంచంలోనే అతి తక్కువ విలువ ఉన్న కరెన్సీలలో ఇప్పుడు ఇరాన్ రియాల్ మూడో స్థానంలో ఉంది. ఈ కోణంలోంచి చూస్తే, అణు ఒప్పందం కుదుర్చుకోవడం ఇరాన్‌కూ మంచిదే. కానీ, అందుకు ట్రంప్ ఎంచుకున్న మార్గమే ఆ దేశాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. అందుకే, పరోక్ష చర్చలకు సరేంటూ ఒకవైపు పచ్చజెండా ఊపినా, మరోవైపు ట్రంప్ బాంబు దాడులు చేసినా తిప్పికొట్టగలిగే విధంగా ఇరాన్ తగిన ఏర్పాట్లు చేసుకుంటోంది.భూగర్భ క్షిపణి నగరం నిర్మాణం అందులో భాగమే. దేశవ్యాప్తంగా లాంచ్ ప్యాడ్ లపై క్షిపణులను నిలిపి, అమెరికా వైమానిక దాడులను కాచుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. యురేనియం నిల్వలను సమకూర్చుకోవడంతోపాటు హుతీలకు ఇరాన్ మద్దతుగా నిలబడటం కూడా అమెరికా, ఇజ్రాయెల్‌కు కంటగింపుగా మారింది. ఇరాన్ అణ్వాయుధాలు సమకూర్చుకుంటే, దానిని దారికి తేవడం సులభం కాదన్న సంగతి ఈ మిత్ర ద్వయానికి తెలుసు కాబట్టే మరోసారి అణు ఒప్పందం పేరిట దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి.తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబుల దాడి చేస్తామని హెచ్చరించడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. అగ్రరాజ్యాధిపతిగా ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా నిలబడవలసిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే తన దుందుడుకు చేష్టలతో కావలసినంత అప్రదిష్ట మూటగట్టుకున్నారు. పరిణతి చెందిన రాజకీయవేత్తగా, హుందాగా ప్రవర్తించవలసిన ఆయన, తన వింత పోకడలతో అమెరికా అధ్యక్ష పీఠానికే మాయని మచ్చగా పరిణమించారు. సమస్య పరిష్కారానికి సామ దాన భేద దండోపాయాలని నాలుగు మార్గాలు ఉన్నాయని పెద్దలు చెబుతారు. కానీ, ట్రంప్‌కు తెలిసింది ఒక్క దండోపాయం మాత్రమే. బెదిరించి, భయపెట్టి శత్రువులను లొంగదీసుకోవాలనుకోవడం ఎల్లవేళలా చెల్లదు. ఈ సత్యాన్ని ట్రంప్ ఎంత తొందరగా గ్రహిస్తే, అగ్రరాజ్యానికి అంత మేలు చేసినవారవుతారు.

# న్యాయ వ్యవస్థలో ఏదీ పారదర్శకత?





%ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల దగ్ధం వ్యవహారం న్యాయ వ్యవస్థపై కమ్ముకున్న అసంతృప్తి, అవిశ్వాసులకు ఆజ్యం పోస్తోంది. ఈ విషయమై బహిరంగ దర్యాప్తుకు, చర్చకు అటు సుప్రీం కోర్టు, ఇటు కేంద్ర ప్రభుత్వం సైతం నిరాకరించడంతో న్యాయ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. సాధారణ నేర దర్యాప్తు ప్రక్రియకు తిలోదకాలిచ్చి, అంతర్గత విచారణ పేరుతో కనీసం ఎఫ్ఐఆర్ దాఖలుకు సైతం సుప్రీం కోర్టు నిరాకరిస్తుంది. అంతర్గత విచారణ నివేదిక అనంతరం చూద్దాం అంటున్నది. మరోవంక, ఈ విషయమై రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చొరవ తీసుకొని తన ఛాంబర్‌లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు గాని పార్లమెంట్ ఉభయ సభలలో ఈ విషయమై చర్చించేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

పజాస్వామ్యానికి పుట్టినిల్లు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అని చెప్పుకునే మన దేశంలో మాత్రమే పార్లమెంటు సభ్యులు తమ జీతాలను తామే పెంచుకొంటుంటారు. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకొంటుంటారు. ఈ వ్యవస్థలపై వస్తున్న తీవ్రమైన ఆరోపణల విషయంలో బహిరంగ విచారణకు సిద్ధపడరు. నోట్ల కట్టల దగ్ధం విషయంలో జస్టిస్ వర్మను దోషిగా పేర్కొనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన నివేదికలో స్పష్టం చేశారు. ఆ నివేదికను వెబ్ సైట్‌లో ప్రచురించడం ద్వారా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా అత్యున్నత స్థాయిలో పారదర్శకతకు దోహదపడ్డారని ప్రశంసలు అందుకున్నారు. అయితే ఆ వెంటనే ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా సుప్రీం కోర్టు నివారించడం విస్మయం కలిగిస్తోంది.మూడు నెలల వ్యవధిలో న్యాయమూర్తులపై ఆంతరంగిక విచారణకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా ఆదేశించడం ఇది రెండో సంఘటన కావడం గమనార్హం. గత డిసెంబర్‌లో అలహాబాద్ న్యాయమూర్తి శేఖర్ యాదవ్ ఉమ్మడి పౌరస్మృతి గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు సైతం ఇటువంటి నిర్ణయమే తీసుకున్నారు. మరోవంక జస్టిస్ వర్మను బార్ అసోసియేషన్‌ల అభ్యంతరాలను ఖాతరు చేయకుండా అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం ద్వారా సుప్రీం కోర్టుతో పాటు, కేంద్ర ప్రభుత్వం సైతం వ్యవహరించిన తీరు మన న్యాయవ్యవస్థలో ఎటువంటి జవాబుదారీతనానికి దోహదపడదని స్పష్టం అవుతుంది. అయితే నేడు న్యాయస్థానాలు, న్యాయమూర్తుల ప్రవర్తన పట్ల సమాజం సునిశితంగా గమనిస్తోంది మరచిపోతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలలో వారి వ్యవహారాలు తరచూ బహిర్గతం అవుతున్నాయి.అదే విధంగా అవినీతి ఆరోపణలు తలెత్తినప్పుడు ఆరోపణలకు గురైన వారిని బదిలీ చేయడం ద్వారా ప్రజల దృష్టి మళ్లించే పాతకాలపు ప్రయత్నాలు ఇప్పుడు చెల్లుబాటు కావని కూడా గుర్తించాలి. అదే ధోరణిలో వెంటనే జస్టిస్ వర్మను అలహాబాద్‌కు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకోగానే 'మీకు పనికిరాని చెత్త'ను మాకు పంపుతారా? అంటూ అలహాబాద్ బార్ అసోసియేషన్ ఆగ్రహం, నిరసన వ్యక్తం చేయడం గమనించాలి. గతంలో సహచర న్యాయమూర్తులు తీవ్రమైన అవినీతి చర్యలకు పాల్పడ్డారని నిర్దుష్టమైన ఆరోపణలు చేసిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిని నేరుగా జైలుకు పంపారు. న్యాయమూర్తులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చిన సమయంలో పారదర్శకంగా న్యాయ వ్యవస్థ గాని, ప్రభుత్వం గాని స్పందించడం లేదు. దానితో మన న్యాయవ్యవస్థలో పారదర్శకత ప్రశ్నార్థకంగా మారింది. అవినీతి ఆరోపణలపై విచారణకు చట్టప్రకారం నిర్దిష్టమైన ప్రక్రియ ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం తమపై వచ్చిన ఎటువంటి అవినీతి ఆరోపణలపై ప్రాథమిక విచారణకు సైతం సిద్ధపడటం లేదు. మరోవంక న్యాయవ్యవస్థ సైతం అటువంటి విధానాన్నే అనుసరిస్తుంది. ప్రజాస్వామ్యంలో మూలస్తంభాలుగా భావించే కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ అనుసరిస్తున్న తీరు మన వ్యవస్థ పట్ల ప్రజలలో ఎటువంటి విశ్వాసాన్ని చూరగొనేందుకు దోహదపడటం లేదని చెప్పవచ్చు. గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన ఆరుగురు అవినీతి చర్యలకు పాలపడ్డారని అంటూ మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి శాంతి భూషణ్ నిర్దుష్టమైన ఆరోపణలు చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పు ఇవ్వగానే, సంబంధిత న్యాయమూర్తి వేరేచోట ఆస్తులు సమకూర్చుకోవడాన్ని చూపారు.

శాంతి భూషణ్ మృతి చెందారు. ఆయన కుమారుడు ప్రశాంత్ భూషణ్ ఈ కేసులో పిటిషన్ దారునిగా చేరారు. అయినా ఈ పిటిషన్‌ను విచారించే సాహసం అత్యున్నత న్యాయస్థానం ఇప్పటికీ చేయడం లేదు. అయితే ఈ అంశాన్ని ఆసరాగా తీసుకుని న్యాయమూర్తుల నియామకంలో సంస్కరణల అంశంను మరోసారి తెరపైకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ జరిపిన అఖిలపక్ష సమావేశంలో సైతం ఈ సంస్కరణ అంశాన్నే ప్రముఖంగా ప్రస్తావించడం గమనార్హం. న్యాయమూర్తి ఇంట్లో భారీగా నోట్లకట్టలు బయటపడటంపై దేశవ్యాప్తంగా సామాన్యుల్లో సైతం ఆగ్రహం వ్యక్తం కావడం వంటి పరిణామాలను అవకాశంగా తీసుకుని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి)పై మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.

గతంలో ఎన్‌జెఎసిని తిరస్కరించిన సుప్రీం కోర్టు ప్రస్తుత పరిస్థితుల్లో అలా వ్యతిరేకించే అవకాశాలు లేవని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నట్టు సమాచారం. ఒకవేళ తాము అలాంటి బిల్లును ప్రవేశపెడితే గతంలో లభించిన విధంగానే ఈసారి కూడా దానికి కాంగ్రెస్‌తో సహా అన్ని పక్షాలు ఏకగ్రీవ ఆమోదం లభిస్తుందని మోడీ ప్రభుత్వం విశ్వాసంతో ఉన్నది.

# బెట్టింగ్ యాప్‌లకు జీవితాలు బలి




%ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసేవాళ్లపై తెలంగాణ పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ఇంకా యాప్స్ ప్రమోషన్‌ను ఆపడం లేదు. దేశవ్యాప్తంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తూ కోట్లలో సంపాదిస్తున్నవాళ్లు వేల మంది ఉన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలే కాకుండా మరికొందరు బెట్టింగ్ టిప్స్ మాటున యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. టెలిగ్రామ్‌లో బెట్టింగ్ టిప్స్ పేరుతో ఛానళ్లు ఓపెన్ చేసి, అందులో మ్యాచ్ ప్రిడక్షన్స్ చెబుతూ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి చాలా మంది యువతీ యువకులు ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆటలు ఆడి తమ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.సరదాగా ఆడటం మొదలుపెట్టి, ఆ ఆటలకు బానిసై, పెయిడ్ గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ ఆడి దాచుకున్న డబ్బులను కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకుపోయి, అప్పులు కట్టలేక తమ ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అప్పుల పాలైనటువంటి వారు తిరిగి కట్టలేక ఇంట్లో వాళ్లకు చెప్పలేక, తమ ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇంకొందరైతే అప్పులు తీర్చేందుకు దొంగలుగా, చైన్స్ స్నాచర్లుగా, సైబర్ నేరగాళ్లుగా మారుతున్నారు.డబ్బుల కోసం ఇంట్లో వారిని చంపడానికి కూడా వెనకాడడం లేదు. బంధాలు బంధుత్వాలను కూడా మరిచి ప్రాణాలను తీస్తున్నారు. ఈ పెయిడ్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ బారినపడి నేటి యువత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. ఇందులో ఎక్కువగా 20 నుండి 35 సంవత్సరాల వయస్కులు ఎక్కువగా ఉండడం అందరినీ ఆందోళన కలిగించే విషయం. ఈజీ మనీ కోసం అలవాటు పడినటువంటి వారు ఇంటర్నెట్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్‌లను వెతికి అందులోని రమ్మీ, ఐపిఎల్ బెట్టింగ్, ఫ్రీ మనీ ఎర్నింగ్ యాప్స్ అని ఎన్నో యాప్‌లను ఉపయోగిస్తూ ఆన్ లైన్‌లో సరదాగా మొదలుపెట్టిన ఆటలు, చివరికి వాటికి అలవాటు పడి జీవితాన్ని బలి తీసుకునే దిశగా వెళ్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా టెలిగ్రామ్‌లో క్రికెట్ అనలిస్టు పేరుతో ఒకరు, సౌత్ ఇండియా కింగ్ పేరుతో మరొకరు విపరీతంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ప్రిడక్షన్స్ ఇవ్వడం ద్వారా మీరు లాభాలు సంపాదించండంటూ తమ ఛానల్‌ను, బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారు. ఇలా టెలిగ్రామ్, వాట్సప్‌లో గ్రూపులు ఓపెన్ చేస్తూ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌ను చాలా మంది ఓ వృత్తిగా ఎంచుకుంటున్నారు. కొందరికి అవి ఆన్‌లైన్ గేమ్స్ అని, క్రికెట్ బెట్టింగ్ అని తెలియకుండానే ఆ ఊబిలో చిక్కుకొని పోతున్నారు.

కరోనా సమయంలో పిల్లలకు ఆన్ లైన్ క్లాసులు జరిగేవి. అలాంటి సమయంలో పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాలలో చదువుకునేటువంటి యువతీ యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి లేనివారు ఈజీగా డబ్బులు సంపాదించాలనే యావతో ఆన్ లైన్ ఆటలకు అడిక్ట్ అయ్యి, వాటిపై ఇంట్రెస్ట్ చూపి, డబ్బులు డిపాజిట్ చేసి గేమ్ ఆడితే సంపాదించవచ్చు అన్న ఆశలతో అప్పులు చేసి, అప్పుల ఊబిలో కూరుకుపోయి కష్టపడి సంపాదించిన దాన్నంతా కూడా పోగొట్టుకుంటున్నారు. బెట్టింగులను ఆర్గనైజ్ చేసే వాళ్ళు మొదట్లో కావాలనే కొంత డబ్బును యూజర్లు గెలుచుకునేలా చేస్తారు. దీంతో ఉత్సాహంగా మరింత సొమ్ము తెచ్చి గేమ్స్ ఆడుతూ బెట్టింగ్ కడుతుంటారు. డబ్బులు పోగొట్టుకున్నా మళ్లీ రాకపోతాయని ప్రయత్నిస్తూ నిండా మునిగిపోతుంటారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలో చాలా మంది యూత్ ఇలాగే నష్టపోయారు. ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు వివిధ రకాల యాప్‌లు , వెబ్ సైట్‌ల ద్వారా బిజినెస్ చేస్తున్నాయి. ఇప్పుడు గూగుల్, పేటిఎం, ఫోన్ పేలో ద్వారా కూడా ఈ ఆటలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. కొన్ని సంస్థలు పెయిడ్ గేమ్స్ ద్వారా గేమర్స్‌కి మనీ ఇస్తున్నాయి. ఆన్‌లైన్ రమ్మీ వంటి గేమ్‌లకు రూ. 50 నుంచి కూడా డబ్బు పెట్టే చాన్స్ ఉంటుంది. ముందు కొంత అమౌంట్ గేమ్ ఆడే వారి అకౌంట్‌లోకి వస్తుంది. దీంతో పాటు గేమ్‌లకు రివార్డ్ ఇస్తూ ఆకర్షిస్తుంటారు. టి 20లు, వన్ డేలు, ఐపిఎల్, ఆఖరికి టెస్ట్ మ్యాచ్‌లు, ప్రో కబడ్డీ, రమ్మీ, పేకాట వీడియో గేమ్స్ ఇలా ఆన్ లైన్ మోసానికి బలవుతూ ఉన్నారు. ఇవేకాక ఆన్ లైన్ స్లాట్, బ్లాక్ జాక్, బక్కట్ పోకర్, తీన్ పట్టి, అందరు బహార్, ఆన్‌లైన్ క్యాష్‌ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో యాప్‌లు, ఆన్‌లైన్‌లో మోసాలు పెరిగిపోయి, మొదట్లో రూపాయల్లో ఆశపెట్టి వందల్లో లాభాలు చూపి, తర్వాత వేలల్లో ఆశపెట్టి లక్షలు దోచేస్తున్నారు. నేటి యువతీ యువకులకు పలు రకాల ఆటలపై ప్రజల్లో ఉన్న మోజును క్యాష్ చేసుకునేందుకు నకిలీ యాప్‌లను సృష్టించి, వాటి ద్వారా కూడా సులువుగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ బెట్టింగ్ ఆన్ లైన్ గేమ్‌ల ద్వారా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా, ఇంకా కొన్ని యాప్‌ల గనుక చూస్తే ఇంకా ముందుకు వెళ్లి వారే రుణాలు ఇస్తూ మళ్లీ డబ్బులు కట్టించి అదే గేమ్‌కు బానిసగా కూడా చేస్తున్నారు.

స్మార్ట్ ఫోన్లు రాకముందు ప్రశాంతమైన జీవితం గడిపినటువంటి వారు స్మార్ట్ ఫోన్లు వచ్చిన తర్వాత జీవితాలను బలి తీసుకుంటున్నారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు చైనా, సౌదీ అరేబియా, అరబ్ దేశాల నుంచి ఆపరేటింగ్ చేస్తుంటారు. ఇటీవల చత్తీస్‌గఢ్ లో వెలుగు చూసిన మహాదేవ యాప్ కేసులో ఇదే విషయం తేటతెల్లమైంది. ప్రముఖులతో యాడ్స్ ఇప్పించడం అమాయకులను ముగ్గులోకి దించడం ద్వారా డబ్బులు వసూలు చేయడం, మొత్తంగా ఆటలకు బానిసలు చేయడం నిత్యకృతమైంది. ఇటీవల కాలంలో ఒక కలెక్టర్ దగ్గర పనిచేసేటువంటి గన్‌మెన్ సైతం అప్పుల ఊబిలో చిక్కి తన కుటుంబంతో సహా ప్రాణాలను కోల్పోయారు. ఇలా ఆన్‌లైన్ మోసాలతో దేశంలో కొన్ని వందల మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతున్నది.

ఈ దారుణాలు జరుగుతున్నటువంటి క్రమంలో స్మార్ట్‌ఫోన్ల వాడకం తగ్గించడం మేలు. ఖాళీగా ఉంటూ ఏదైనా చూస్తున్న కొద్దీ ఏవేవో ప్రకటనలు, ఆకర్షించే బొమ్మలు, ఆటలు, మన డిస్‌ప్లే మీద ఆకర్షిస్తూ ఉంటాయి. మరి అలాంటి తరుణంలో వాటి జోలికి పోకుండా వాటిని యాపులను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉంటే మంచిది. వాటి మీద టచ్ చేస్తే ఆ యాప్‌లు డౌన్‌లోడ్ అయి మీ అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులు గానీ లేదా డబ్బులు పెట్టి నష్టపోయేటువంటి పరిస్థితి గానీ వస్తుంది.

# లోక్‌సభ ముందుకు వక్ఫ్ చట్టసవరణ బిల్లు.. ఎన్డీఏ, ఇండియా కూటమి బలాబలాలు ఇవే

%అడుసు తొక్కనేల, కాలు కడగనేల అనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్‌కు అతికినట్లుగా సరిపోతుంది. ఎందుకంటే, అధికారపగ్గాలు చేపట్టిననాటినుంచీ ఆయన చేస్తున్న పని అదే. తాజాగా ఇరాన్ విషయంలోనూ అదే జరుగుతోంది. అణు ఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబు దాడికి సైతం వెనుకాడబోమంటూ ఆయన హెచ్చరిస్తున్నారు. అణ్వాయుధాలు సమకూర్చుకునే దిశగా ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని భారీయెత్తున చేపట్టడం అమెరికాకు, దాని మిత్రదేశం ఇజ్రాయెల్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అయితే, ఇరాన్ ఎందుకిలా చేస్తోందని ప్రశ్నించుకుంటే అందుకు ట్రంప్ మహాశయుడే కారణమని చెప్పకతప్పదు.



ఒకప్పుడు ఇరాన్ అణ్వాయుధాల తయారీయే లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా శుద్ధిచేసిన యురేనియం నిల్వలను భారీగా సమకూర్చుకోవడం మొదలుపెట్టింది. దాంతో, అమెరికాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షల కొరడా ఝుళిపించాయి. అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇరాన్ మెడలు వంచి అణు ఒప్పందానికి తల వంచేలా చేయగలిగారు. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యత్వ దేశాలు, జర్మనీ, యురోపియన్ యూనియన్‌లతో ఇరాన్ 2015లో కుదుర్చుకున్న అణు ఒప్పందం ఎంతో కీలకమైనది. ఈ ఒడంబడిక మేరకు ఇరాన్ 3.67 శాతానికి మించి యురేనియాన్ని శుద్ధి చేయబోనని హామీ ఇచ్చింది. దరిమిలా, పాశ్చాత్య దేశాలు తమ ఆంక్షలను ఉపసంహరించుకోవడంతో ఇరాన్ తెరిపినపడింది. అయితే, ట్రంప్ తొలిసారి అధికారంలోకి రాగానే 2018లో ఈ ఒప్పందాన్ని కాలరాచి, ఏకపక్షంగా బయటకు వచ్చేశారు.

దీంతో ఇరాన్ మళ్లీ తన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఇది గమనించిన ట్రంప్, ఇరాన్‌ను మళ్లీ అణు ఒప్పందానికి రమ్మంటూ ఒత్తిడి చేస్తున్నారు. మొదటిసారి కుదిరిన అణు ఒప్పందంనుంచి ఆయన వెనకాముందూ ఆలోచించకుండా బయటకు రాకపోతే, ఈ పరిస్థితి తలెత్తేది కాదు కదా. వాస్తవానికి ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చాక, ఇరాన్ పై అనేక ఆంక్షలు విధించారు. ఫలితంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఇక ఆయన రెండోసారి గెలిచాక, ఇరాన్ పతనం మరింత వేగం పుంజుకుంది. గత పదేళ్లలో ఆ దేశ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. 2015లో డాలర్‌తో మారకం విలువ 32 వేల రియాల్స్ కాగా, ప్రస్తుతం అది పది లక్షల రియాల్స్‌కు పడిపోయింది. అణు ఒప్పందంనుంచి అమెరికా తప్పుకోవడంతోపాటు పశ్చిమ దేశాలు కూడా ఇరాన్ పై ఆర్థిక ఆంక్షలు విధించిన ఫలితమిది. ప్రపంచంలోనే అతి తక్కువ విలువ ఉన్న కరెన్సీలలో ఇప్పుడు ఇరాన్ రియాల్ మూడో స్థానంలో ఉంది. ఈ కోణంలోంచి చూస్తే, అణు ఒప్పందం కుదుర్చుకోవడం ఇరాన్‌కూ మంచిదే. కానీ, అందుకు ట్రంప్ ఎంచుకున్న మార్గమే ఆ దేశాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. అందుకే, పరోక్ష చర్చలకు సరేంటూ ఒకవైపు పచ్చజెండా ఊపినా, మరోవైపు ట్రంప్ బాంబు దాడులు చేసినా తిప్పికొట్టగలిగే విధంగా ఇరాన్ తగిన ఏర్పాట్లు చేసుకుంటోంది.
భూగర్భ క్షిపణి నగరం నిర్మాణం అందులో భాగమే. దేశవ్యాప్తంగా లాంచ్ ప్యాడ్ లపై క్షిపణులను నిలిపి, అమెరికా వైమానిక దాడులను కాచుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. యురేనియం నిల్వలను సమకూర్చుకోవడంతోపాటు హుతీలకు ఇరాన్ మద్దతుగా నిలబడటం కూడా అమెరికా, ఇజ్రాయెల్‌కు కంటగింపుగా మారింది. ఇరాన్ అణ్వాయుధాలు సమకూర్చుకుంటే, దానిని దారికి తేవడం సులభం కాదన్న సంగతి ఈ మిత్ర ద్వయానికి తెలుసు కాబట్టే మరోసారి అణు ఒప్పందం పేరిట దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి.
తమతో అణుఒప్పందం కుదుర్చుకోకపోతే బాంబుల దాడి చేస్తామని హెచ్చరించడం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. అగ్రరాజ్యాధిపతిగా ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా నిలబడవలసిన డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే తన దుందుడుకు చేష్టలతో కావలసినంత అప్రదిష్ట మూటగట్టుకున్నారు. పరిణతి చెందిన రాజకీయవేత్తగా, హుందాగా ప్రవర్తించవలసిన ఆయన, తన వింత పోకడలతో అమెరికా అధ్యక్ష పీఠానికే మాయని మచ్చగా పరిణమించారు. సమస్య పరిష్కారానికి సామ దాన భేద దండోపాయాలని నాలుగు మార్గాలు ఉన్నాయని పెద్దలు చెబుతారు. కానీ, ట్రంప్‌కు తెలిసింది ఒక్క దండోపాయం మాత్రమే. బెదిరించి, భయపెట్టి శత్రువులను లొంగదీసుకోవాలనుకోవడం ఎల్లవేళలా చెల్లదు. ఈ సత్యాన్ని ట్రంప్ ఎంత తొందరగా గ్రహిస్తే, అగ్రరాజ్యానికి అంత మేలు చేసినవారవుతారు.

# ఇది దా సర్‌ప్రైజు.. జీతం రూ.15 వేలు.. కట్టాల్సిన ట్యాక్స్

ఇది దా సర్‌ప్రైజు.. జీతం రూ.15 వేలు.. కట్టాల్సిన ట్యాక్స్ రూ.34 కోట్లు! ఈ కార్మికుడి కథ తెలుసా?
ఆగ్రాకు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు కరణ్ కుమార్‌కు ఆదాయపు పన్ను శాఖ రూ.34 కోట్ల పన్ను చెల్లించాలని నోటీసు జారీ చేసింది. నెలకు రూ.15,000 జీతం పొందే అతని పాన్ కార్డ్ దుర్వినియోగం చేసినట్లు అనుమానిస్తున్నారు. అతని గత యజమాని పాన్ కార్డును దుర్వినియోగం చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఘటన పాన్ కార్డ్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.%అతనో పారిశుద్ధ్య కార్మికుడు.. నెలకు ఓ రూ.15 వేల జీతం అందుకుంటూ ఉంటాడు. కానీ, అతను ప్రభుత్వానికి బాకీ పడిన ట్యాక్స్ ఎంతో తెలుసా? తెలిస్తే అవునా నిజమా అంత కట్టాలా అంటూ ఎవరైనా నోరెళ్లబెట్టాల్సిందే. ఒక ఏడాడికి ఏకంగా రూ.34 కోట్లు పన్ను చెల్లించాల్సిందిగా ఆదాయపు పన్ను విభాగం అధికారులు ఓ పారిశుద్ధ్య కార్మికుడికి నోటీసులు జారీ చేశాడు. పేరుకి పారిశుద్ధ్య కార్మికుడే కానీ వేరే ఆస్తులు బాగా ఉండి ఉంటాయని అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్టే.. అతనికి ఎలాంటి ఆస్తులు లేవు. మరి రూ.34 కోట్ల పన్ను కట్టమని ప్రభుత్వం ఎందుకు నోటీసులు ఇస్తుందని అనుకుంటున్నారా..? అయితే పూర్తి స్టోరీ తెలుసుకోండి.
ఉత్తర్ ప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన కరణ్ కుమార్ ఖైర్‌లోని ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి నెలకు రూ.15 వేల జీతం వస్తుంది. దాంతోనే తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ నుంచి అతనికి ఓ నోటీసు వచ్చింది. ఆ నోటీసులో ఏముందో అతనికి అర్థం కాలేదు. కాస్త బాగా చదువు వచ్చిన వారికి అదేంటో అని చూపిస్తే.. వాళ్లు అందులో ఉన్న విషయం చదివి వినిపిస్తే.. కరణ్ కుమార్‌కు గుండె ఆగినంత పనైంది. ఆ తర్వాత కొద్ది సేపటికి వావ్ వాటే జోక్ అంటూ నవ్వుకున్నంత సీన్ క్రియేట్ అయింది.
ఆ నోటీసులో 2019-20 ఏడాదికి గాను రూ.34 కోట్ల పన్ను చెల్లించాల్సిందిగా కరణ్‌కుమార్‌ను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఆదేశించింది. నెలకు రూ.15 వేలు సంపాదించే తాను రూ.34 కోట్ల పన్ను ఎలా కడతానంటూ కరణ్ కుమార్ ఆశ్చర్యపోయాడు. మరి కరణ్ కుమార్ పేరిట నోటీసులు ఎందుకు వచ్చాయి.. అంటే అతని పాన్ కార్డ్ దుర్వినియోగం అయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కరణ్ కుమార్ గతంలో పనిచేసిన చోట తన యజమానికి తన పాన్ కార్డు, ఇతర గుర్తింపు పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నాడు. బహుషా అతను ఏమైనా ఇతని పాన్ కార్డు దుర్వినియోగం చేసి ఉంటాడా అని భావిస్తున్నారు ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు.






## బాబోయ్ బంగారం.. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న గోల్డ్..ఈ రోజు తులం ఎంతుందంటే..?

గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. నగరంలో 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. మరి ఏప్రిల్ 1వ తేదీన కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం రోజున బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.బాబోయ్ బంగారం.. ఈ పేరు వింటేనే సామాన్యులు భయపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం గోల్డ్ ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా మారిపోయింది. దీంతో పసిడి ధరలు చుక్కలనంటుతున్నాయి. రోజు రోజుకూ బంగారం ధరలు ఏమాత్రం తగ్గకుండా దూసుకెళ్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,192 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 8,426లుగా ఉంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. మరి ఏప్రిల్ 1వ తేదీన కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం రోజున బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. బంగారం ధరలు..
%-% హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.
%-% విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920గా ఉంది.
%-% ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.84,410, 24 క్యారెట్ల ధర రూ.92,070 గా ఉంది.
%-% ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91.920 గా ఉంది.

%-% చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,410, 24 క్యారెట్ల రేటు రూ.90,990 గా ఉంది.

%-% బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.



వెండి ధరలు.. %-% హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,12,900
%-% విజయవాడ, విశాఖపట్నంలోనూ రూ.1,14,100
%-% ఢిల్లీలో వెండి కిలో ధర రూ.1,03,900 లుగా ఉంది.
%-% ముంబైలో రూ.1,03,900 గా ఉంది.
%-% బెంగళూరులో రూ.1,03,900
%-% చెన్నైలో రూ.1,12,900 లుగా ఉంది.
కాగా, ఈ ధరలు ఉదయం 8 గంటలలోపుగా నమోదైనవి గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

### ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తింవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.



### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.

### ఈ నొప్పితో వేరే సమస్యలు

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.
-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడే డిస్క్ అంటారు.
-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.
-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రికోస్రాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



# జీటీ జోరు.. ఆర్‌సీబీపై ఘన విజయం









జీటీ జోరు.. ఆర్‌సీబీపై ఘన విజయం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి సొంతగడ్డపై చుక్కెదురైంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయంగా దూసుకెళుతున్న ఆర్‌సీబీకి గుజరాత్ టైటాన్స్(జీటీ) బ్రేక్‌లు వేసింది. బుధవారం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జీటీ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 169/8 స్కోరు చేసింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి సొంతగడ్డపై చుక్కెదురైంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచి అజేయంగా దూసుకెళుతున్న ఆర్‌సీబీకి గుజరాత్ టైటాన్స్(జీటీ) బ్రేక్‌లు వేసింది. బుధవారం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జీటీ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 169/8 స్కోరు చేసింది. లివింగ్‌స్టన్(40 బంతుల్లో 54, ఫోర్, 5సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. సిరాజ్ (3/19), సాయికిషోర్ (2/22) అదరగొట్టారు. ముఖ్యంగా సిరాజ్.. సాల్ట్ (14), పడిక్కల్ (4), లివింగ్‌స్టన్‌ను ఔట్ చేసి ఆర్‌సీబీని దెబ్బకొట్టాడు. లక్ష్యఛేదనను గుజరాత్ 17.5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. బట్లర్(39 బంతుల్లో 73 నాటౌట్, 5ఫోర్లు, 6సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, సుదర్శన్ (49), రూథర్‌ఫర్డ్(30 నాటౌట్) ఆకట్టుకున్నారు. భువనేశ్వర్ (1/23), హాజిల్‌వుడ్(1/43) ఒక్కో వికెట్ తీశారు. సిరాజ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.%బట్లర్ బాదేశాడు : భారీ మెరుపులేమీ లేకపోయినా ఛేదనలో గుజరాత్ ఇన్నింగ్స్ వేగంగానే మొదలైంది. ఓ సిక్స్, బౌండరీతో టచ్‌లోనే కనిపించిన సారథి గిల్ (14).. భువనేశ్వర్ ఐదో ఓవర్లో లివింగ్‌స్టన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. మరో ఎండ్‌లో సుదర్శన్ వేగంగా ఆడుతూ రన్‌రేట్ పడిపోకుండా జాగ్రత్తపడ్డాడు. గిల్ నిష్క్రమణతో వన్‌డౌన్‌లో వచ్చిన బట్లర్.. రసిక్ సలమ్ 9వ ఓవర్లో గేర్ మార్చి 4, 6, 6 బాది టైటాన్స్ ఇన్నింగ్స్‌కు ఊపుతెచ్చాడు. బట్లర్ స్ఫూర్తితో సుదర్శన్ కూడా కృనాల్ 12వ ఓవర్లో రెండు బౌండరీలు రాబట్టాడు. 13వ ఓవర్లో బంతిని మార్చడం బెంగళూరుకు కలిసొచ్చింది. హేజిల్‌వుడ్ ఓవర్లో సుదర్శన్.. అనవసరపు షాట్ ఆడి జితేశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో రెండో వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. పరుగు తేడాతో సుదర్శన్ అర్ధసెంచరీ సాధించే అవకాశాన్ని కోల్పోయాడు. సుదర్శన్ స్థానంలో క్రీజులోకొచ్చిన రూథర్‌ఫర్డ్..బట్లర్‌కు జతకలిశాడు. అప్పటికే క్రీజులో పాతుకుపోయిన బట్లర్..బెంగళూరు బౌలర్లను ఆటాడుకున్నాడు. లివింగ్‌స్టన్ 15వ ఓవర్‌లో ఫోర్, సిక్స్‌తో బట్లర్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. మరో వికెట్ పడకుండానే బట్లర్, రూథర్‌ఫర్డ్ గుజరాత్ గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు.ఓపెనర్లపై అతిగా ఆధారపడి వాళ్లు విఫలమైతే ఏం జరుగుతుందో బెంగళూరుకు మూడో మ్యాచ్‌లోనే తెలిసొచ్చింది. 38/3.. తొలి పవర్ ప్లేలో ఆర్‌సీబీ స్కోరిది. గత రెండు మ్యాచ్‌లలో ఆ జట్టు పవర్ ప్లే (కోల్‌కతాపై 80/0, చెన్నైపై 56/1)లోనే ప్రత్యర్థులపై విరుచుకుపడినా సొంతగడ్డపై మాత్రం తేలిపోయింది. రెండో ఓవర్లో కోహ్లి నిష్క్రమించాడో లేదో ఆ జట్టు టాపార్డర్ పెవిలియన్‌కు క్యూకట్టింది. అర్షద్ ఖాన్ (1/17) రెండో ఓవర్లో నాలుగో బంతిని బ్యాక్‌వర్డ్ స్కేర్ దిశగా షాట్ ఆడబోయిన కోహ్లి.. అక్కడే ఉన్న ప్రసిధ్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత సిరాజ్ వరుస ఓవర్లలో.. పడిక్కల్ (4), సాల్ట్ (14)ను ఔట్ చేసి బెంగళూరును ఒత్తిడిలోకి నెట్టాడు. 7వ ఓవర్లో బౌలింగ్ మార్పుగా వచ్చిన ఇషాంత్ శర్మ (1/27).. కెప్టెన్ రజత్ పటిదార్ (12)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో బెంగళూరు కష్టాలు రెట్టింపయ్యాయి.

ఆ ముగ్గురి మెరుపులతో..

42 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టును జితేశ్, లివింగ్‌స్టన్ ఆదుకున్నారు. ఇషాంత్ 9వ ఓవర్లో జితేశ్.. 6, 4, 4తో ఎదురుదాడికి దిగాడు. కానీ సాయికిషోర్ 13వ ఓవర్లో తెవాటియా చేతికి చిక్కడంతో 52 బంతుల ఐదో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కృనాల్ (5) సైతం నిరాశపరిచాడు. ఆరంభంలో తన శైలికి భిన్నంగా ఆడిన లివింగ్‌స్టన్.. రషీద్ ఖాన్ 18వ ఓవర్లో 6, 6, 6తో గేర్ మార్చి 39 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఆఖర్లో టిమ్ డేవిడ్ (18 బంతుల్లో 32, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులతో బెంగళూరు పోరాడగలిగే స్కోరును సాధించింది.

సంక్షిప్త స్కోర్లు

బెంగళూరు: 169/8 (లివింగ్‌స్టన్ 54, జితేశ్ 33, సిరాజ్ 3/19, సాయి 2/22)బీ

గుజరాత్: 17.5 ఓవర్లలో 170/2(బట్లర్ 73 నాటౌట్, సుదర్శన్ 49,భువనేశ్వర్ 1/23, హాజిల్‌వుడ్ 1/43)





## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| పంజాబ్ | 2 | 2 | 0 | 4 | 1.48 |
| ఢిల్లీ | 2 | 2 | 0 | 4 | 1.32 |
| బెంగళూరు | 3 | 2 | 1 | 4 | 1.14 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 | 0.80 |
| ముంబై | 3 | 1 | 2 | 2 | 0.30 |
| లక్నో | 3 | 1 | 2 | 2 | -0.15 |
| చెన్నై | 3 | 1 | 2 | 2 | -0.77 |
| హైదరాబాద్ | 3 | 1 | 2 | 2 | -0.87 |
| రాజస్థాన్ | 3 | 1 | 2 | 2 | -1.11 |
| కోల్‌కతా | 3 | 1 | 2 | 2 | -1.42 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# గీతామృత స్నానం

'సకృద్ గీతామృత స్నానం సంసార మల నాశనం' అని 'గీతా మహాత్మ్యం' పలుకుతున్నది. అంటే, 'భగవద్గీత' అనే అమృత జలంతో స్నానం చేసేవారికి సంసార మలం నశించిపోతుంది. కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాలే మనిషికి ఆరు శత్రువులు. వాటివల్లనే శోకమోహాలు కలుగుతాయి. ఫలితంగా జన్మమృత్యు పరంపర కొనసాగుతుంది. 'గీతామృత స్నానం' ఆ సంసార మలాన్ని తొలగిస్తుంది. 'గీతా గంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే' అనికూడ 'గీతా మహాత్మ్యం' పలికింది. అంటే, గీతా గంగాజలాన్ని తాగేవారికి పునర్జన్మే ఉండదు.



శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం' మధ్యమధ్యలో దాని మహిమను పదేపదే చెప్పాడు. 'ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే'. 'అర్జునా! నువు నాపట్ల ఏనాడూ అసూయ లేనివాడవు. కనుక, ఈ పరమగుహ్యమైన జ్ఞానాన్ని, అనుభూతిని నేను నీకు చెబుతున్నాను' (భగవద్గీత: 9-1) అన్నాడు. అంటే, 'గీతా సందేశం అత్యంత రహస్యమైందని, అసూయా రహితుడైన కారణంగా అర్జునునికి తాను చెబుతున్నానని' భగవంతుడు అన్నాడు. 'పరం భూయ ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్' (భగవద్గీత: 14-1) అని మరొక చోట అన్నాడు. అంటే, 'దేనిని తెలిసికొని మునులందరు పరమసిద్ధిని పొందారో.. ఆ సమస్త జ్ఞానంలో ఉత్తమమైన, పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని తిరిగి నేను చెప్పబోతున్నాను'.

**ఇదే గీతా మహిమ.**

భగవంతుడు చేసిన గానమే భగవద్గీత. 'యుద్ధంలో బంధుమిత్రులను, గురువులను వధించి పొందే విజయం తనకు వద్దని' అర్జునుడు తీవ్ర దుఃఖితుడై కర్తవ్య విముఖతను ప్రదర్శించాడు. అప్పుడు అతనిలో తిరిగి 'కర్తవ్య పరాయణత్వాన్ని' నింపడానికి శ్రీకృష్ణ భగవానుడు చేసిన గానమే 'భగవద్గీత'. అది విన్న అర్జునుడు తన మోహాన్ని, దుఃఖాన్ని, సందేహాలను విడిచిపెట్టి యుద్ధం చేశాడు. చివరకు సంపూర్ణ విజయం సాధించాడు. అందుకే, భగవద్గీత 'విజయగీతి'గా ప్రఖ్యాతి చెందింది. ఇది అర్జునుణ్ని 'అనూహ్య విజయం వైపు'కు నడిపించింది. మానవాళిని కూడా ఓటమినుండి విజయం వైపుకు నడిపించే దివ్య సందేశమే 'భగవద్గీత'.

**సంపూర్ణ వెలుగులు**

సందేహాలు, సమస్యలు చుట్టుముట్టినప్పుడు మనిషి తనకంటే ఉన్నతుడైనవాడని భావించే మరొక మనిషిని ఆశ్రయిస్తాడు. ఆ వ్యక్తి పలికే సలహాలను పాటించే ప్రయత్నమూ చేస్తాడు. అతడు బద్ధుడై ఉంటాడు కనుక, అతని మాటలు పూర్తిగా లాభకరమవుతాయనీ చెప్పలేం. మనిషి సత్త్వరజస్తమో గుణాలతో బంధితుడై ఉంటాడు. 'జన్మమృత్యు జరావ్యాధుల'నే నాలుగు కష్టాలతో బంధితుడై ఉంటాడు.

ఆకలిదప్పులు వంటి ఆరు క్లేశాలూ అతణ్ణి కట్టి పడేస్తాయి. అన్నిటికీ మించి అతడు నాలుగు దోషాల నడుమ బంధితుడై ఉంటాడు. అవి: పొరపాట్లు చేయడం (ప్రమాద), మోహానికి గురికావడం (భ్రమ), అసమగ్రమైన ఇంద్రియాలను కలిగి ఉండటం (కరణ పాటవ), మోసప్రవృత్తిని కలిగి ఉండటం (విప్రలిప్స). ఇవి బద్ధమనిషిని పీడించే నాలుగు దోషాలు. అందుకే, అతడు పలికే మాటలు సంపూర్ణం, కాలాతీతం, సార్వజనీనం కాలేవు.

అయితే, భగవంతుడు పూర్ణుడు, గుణాతీతుడు, నాలుగు దోషాలకు అతీతుడు కాబట్టి, ఆయన వాక్కు కాలాతీతం, దేశాతీతమై ఉంటుంది. సర్వకాల సర్వావస్థలకూ అది అన్వయమవుతుంది. భగవద్వాణియైన భగవద్గీత ఈ రకంగానే 'కాలాతీత సందేశం' అయింది. 'శ్రుణు మే పరమం వచః. నా ఉత్తమమైన సందేశాన్ని విను' అని శ్రీకృష్ణుడు అర్జునునికి గీతా సందేశం మధ్యలో చెప్పాడు. భగవద్వాణి మనకు జీవితంలో సంపూర్ణ వెలుగులను ప్రసాదిస్తుంది.

**మూడు రహస్య జ్ఞానాలు**

'భగవద్గీత'లో మూడు రహస్యాలు వున్నాయి. అవి: రహస్యం, రహస్యతరం, రహస్యతమం. 'ఈ జగత్తులో తాను అవ్యక్త_రూపంలో వ్యాపించి ఉన్నానని' శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం'లో చెప్పాడు.

ఇది రహస్య జ్ఞానం. ప్రతి జీవి హృదయంలో తాను పరమాత్ముని రూపంలో నిలిచి ఉండి, అతని జీవనగతులను నిర్దేశిస్తున్నానని, ఎవరైతే ఆ రూపాన్ని శరణు పొందుతారో వారు పరమశాంతిని, పరమపదాన్ని సైతం పొందగలరని' గీతాచార్యుడు ఉద్ఘాటించాడు. ఇది 'రహస్యతర' జ్ఞానం. అయితే, తననే స్మరించడం, తనకు భక్తులు కావడం, తనను పూజించడం, నమస్కరించడమనేది 'రహస్యతమ' జ్ఞానమని శ్రీకృష్ణుడు అన్నాడు. 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ. సమస్త ధర్మాలను త్యజించి కేవలం నన్ను శరణు పొందు' అని శ్రీకృష్ణుడు పలికిన విషయమే 'రహస్యతమ' జ్ఞానం.

**అణువణువునా భగవత్ప్రేమ**

భగవంతుడు నిరాకార బ్రహ్మ రూపంలో సర్వత్రా వ్యాపించి ఉన్నాడనే 'రహస్యజ్ఞానం' ద్వారా మనిషి పాపభీతితో జీవిస్తాడు. నిజానికి ధర్మాచరణలోనే ఉంటాడు. పుణ్యకార్యాలనే చేపడతాడు. ఆ విధంగా అతని జీవితం పురోగమిస్తుంది. సకల జీవుల హృదయాలలో ఉన్న పరమాత్ముని రూపజ్ఞానమే 'రహస్యతర' జ్ఞానం.

దానిని తెలుసుకోవడం ద్వారా మనిషి జగత్తులో అభయత్వాన్ని పొందుతాడు. తన కార్యాలలో నిశ్చయంగా విజయాన్ని సాధిస్తాడు. సర్వదా ఉన్నత జన్మలనే పొందుతాడు. బుద్ధిమంతుడు కోరుకునేవి ఇవేగా! ఇక సచ్చిదానంద విగ్రహుడైన శ్రీకృష్ణుని గురించి సంపూర్ణంగా తెలుసుకొని, ఆయనను శరణాగతి పొందడం ద్వారా మనిషి మానవజన్మను సఫలం చేసికొని, మోక్షాన్ని పొందుతాడు. భగవత్ప్రేమను తన అణువణువులోనూ నింపుకొంటాడు. సకల మానవాళికి శ్రేయోభిలాషి అవుతాడు. తరతరాలకు మార్గదర్శకుడవుతాడు. ఈ 'రహస్యతమ' జ్ఞానాన్ని తెలుసుకొన్న వారికి 'రహస్య, రహస్యతర జ్ఞానాల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా నిశ్చయంగా కలుగుతాయి.

**అనివార్యం.. గీతా శ్రవణం!**

మనిషి బతికి ఉండాలంటే శ్వాస తీసుకోవడం అనివార్యం. అది ఇష్టముంటే చేసేది, ఇష్టం లేకపోతే ఆపే పని కాదు కదా. అలాగే, మానవజన్మను సఫలం చేసుకొని, ఇహపరాలలో విజయం సాధించాలంటే భగవత్సందేశ రూపంలోని 'భగవద్గీత'ను విని, ఆచరించవలసిందే. వినకపోతే వినాశనం తప్పదని గీతాచార్యుడే హెచ్చరించాడు.

'నువు నాపట్ల చిత్తం కలవాడవైతే నా అనుగ్రహంతో జీవితంలోని అన్ని ఆటంకాలనూ దాటుతావు. కానీ, నా మాటలు వినకుండా, నేను చెప్పినట్లు చేయకుండా, నీ ఇష్టప్రకారం పనిచేస్తే.. నశిస్తావు' (భగవద్గీత: 18-58) అని శ్రీకృష్ణుడు తీవ్రంగా పలికాడు. కాలాతీతమైన గీతా సందేశాన్ని ప్రామాణిక పరంపరలో తెలుసుకొని, నేర్చుకొని నిత్య జీవితంలో ఆచరించాలి.

గీతా సంస్కృతిని అలవరచుకోగలిగితే సర్వాభీష్టాలను పొందగలం. జీవితంలోని సర్వరంగాలలోనూ విజయాలను సాధించగలం. ఈ స్వానుభవంతో గీతాసందేశ మహిమను సమస్త ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. అప్పుడు ప్రపంచ జనులంతా సుఖజీవులవుతారు. సర్వేజనా సుఖినోభవంతు!

# హరే రామ హరే రామ - రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12౦ఞ 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలూ 16,000 %ఇ% 108 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000%ఇ% 16 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!



పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి. 'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.ఏకో బహూనాం యో విదధాతి కామాన్ జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమని త్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత' ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# రాశిఫలాలు



**మేషం...**
నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. రుణబాధలు తొలగిపోతాయి. ధైర్యసాహసాలతో ముందుకువెళ్తారు.

**వృషభం...**
వృత్తిలో ఇబ్బందులను అధిగమిస్తారు. ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. మీరు చేసే ప్రతిపనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతనకార్యాలు ప్రారంభిస్తారు.

**మిథునం...**
గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం..**
కీర్తి, ప్రతిష్ఠలు అధికమవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందంగా ఉంటారు. ప్రతయ్న కార్యాలన్నింటిలో సఫలీకృతులవుతారు.

**సింహం..**
పక్కదోవ పట్టించేవారి మాటలు వినకూడదు. క్రీడాకారులకు, రాజకీయరంగాల్లోని వారికి మానసిక ఆందోళన తప్పదు. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరాస్తుల విషయంలో మిక్కిలి జాగ్రత్త అవసరం. నూతన కార్యాలు వాయిదావేసుకోవడం మంచిది.

**కన్య...**
కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్తవహించడం అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలు ఏర్పడతాయి. ఇతరులకు హానితలపెట్టే కార్యాలకు దూరంగా ఉంటారు.

**తుల..**
విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. కుటుంబ కలహాలకు దూరంగా ఉంటే మేలు. ఆరోగ్యం గురించి జాగ్రత్తపడటం మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. డబ్బును పొదుపుగా వాడుతారు.

**వృశ్చికం...**
నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. వినోదాల్లో పాల్గొంటారు. చర్చలు, సదస్సులు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు...**
పిల్లలవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. అధికారులతో గౌరవింపబడుతారు. పట్టుదలతో కొన్ని కార్యాలు పూర్తిచేసుకుంటారు. అనారోగ్య బాధలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. నూతన వ్యక్తులు పరిచయమవుతారు.

**మకరం...**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు. రుణబాధలు తొలగిపోతాయి. శత్రుబాధలు ఉండవు.

**కుంభం...**
బంధు, మిత్ర విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. మానసిక ఆందోళన అధికమవుతుంది. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతన కార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

**మీనం...**
ధనచింత ఉండదు. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది. సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.